PRABHATA SURYA
# ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 2 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


### సెప్టెంబరు చివర్లో టాటా కేపిటల్ ఐపీఓ

బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ) టాటా కేపిటల్ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ఈ నెలాఖర్లో ఉండనుంది. సెప్టెంబరు 22తో ప్రారంభమయ్యే వారంలో పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకు కంపెనీ సిద్ధమవుతోంది. ప్రతిపాదిత పబ్లిక్ ఇష్యూ ద్వారా టాటా కేపిటల్ 2 బిలియన్ డాలర్లను (సుమారు రూ.17,200 కోట్లు) సమీకరించాలని అనుకుంటోంది. పబ్లిక్ ఇష్యూ అనంతరం కంపెనీ షేర్లు సెప్టెంబరు 30 కల్లా ఎక్స్ఛేంజీల్లో నమోదుకా వచ్చు. ఇష్యూలో భాగంగా మొత్తంగా 47.58 కోట్ల షేర్లను విక్రయించనుండగా.. ఇందులో తాజా షేర్ల విభాగంలో 21 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా 47.58 కోట్లను కంపెనీ జారీ చేయనుంది. ఓఎఫ్ఎస్ విభాగంలో టాటా సన్స్ 23 కోట్ల షేర్లను, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ) 3.58 కోట్ల షేర్లను విక్రయించనున్నారు.


విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news


# తక్షణ సాయం రూ.10 కోట్లు



- తీవ్ర నష్టం వాటిల్లిన జిల్లాలకు వెంటనే ఇస్తాం
- సమగ్ర వివరాలతో రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- వరద సహాయక చర్యల్లో వేగం పెంచండి
- కేంద్ర సాయం కోరేందుకు దిల్లీకి ఉప ముఖ్యమంత్రి బృందం
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్
- ఎస్డీఆర్ఎఫ్ నిధులను ఖర్చు చేయకపోవడంపై ఆగ్రహం

సూర్య హైదరాబాద్


భారీ వర్షాలు, వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన జిల్లాల కలెక్టర్లకు తక్షణ ఉపశమనం కింద రూ.10 కోట్లు, సాధారణ నష్టం చోటుచేసుకున్న జిల్లాల కలెక్టర్లకు రూ.5 కోట్ల చొప్పున విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మున్ముందు అకాల వర్షాలు, వరదలు తరచూ సంభవించే ప్రమాదముందని... అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉండటంతోపాటు విపత్తుల సమయంలో తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్లాలని ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో భారీ వర్షాలు, వరదలతో చోటుచేసుకున్న నష్టంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, పరిహారాలను వెంటనే విడుదల చేయాలని సూచించారు. రాష్ట్రంలో గతేడాది సంభవించిన వరదలతో కలిగిన నష్టాలకు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై సీఎం ఆరా తీశారు. గతేడాదితోపాటు ప్రస్తుతం వివిధ శాఖల పరిధిలో వాటిల్లిన నష్టాలపై వేర్వేరు నివేదికలను 2 రోజుల్లోగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ రెండు నివేదికలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని బృందం ఈ నెల 4న దిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులకు అందజేస్తుందని తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ నిధులను నిబంధనల ప్రకారం ఖర్చు చేయడంలో అధికారులు అలసత్వం చూపడంపై సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని శాఖలు ఈ నిధులను సక్రమంగా వినియోగించాలని, సకాలంలో వినియోగ పత్రాల(యూసీ)ని సమర్పించాలని స్పష్టంచేశారు. వరదలతో రాష్ట్రవ్యాప్తంగా 257 చెరువులు, కుంటలకు గండ్లు పడ్డాయని అధికారులు వెల్లడించా... "చిన్న నీటిపారుదల విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్, ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకుని- మిగతా2లో

## హైడ్రోజన్ బాంబు త్వరలో పేలుస్తా!



- ఓట్ల చోరీపై మరిన్ని నిజాలు బయటపెడతా
- 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో రాహుల్
- ఓట్ల దొంగతనంపై మరిన్ని నిజాలు బయటపెట్టిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ముఖం చూపించలేని పరిస్థితి వస్తుంది
- ఓట్ల చోరీని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోమని విప్లవాత్మక రాష్ట్రమైన బిహార్ యావత్ దేశానికి స్పష్టమైన సందేశం ఇచ్చింది

## హిమాచల్, ఉత్తరాఖండ్‌లో వర్ష బీభత్సం



- కొండచరియలు విరిగి ఏడుగురు మృత్యువాత
- ఛార్‌ధామ్, హేమ్‌కుండ్ యాత్రలు నిలిపివేత

## 99.5% ఓటర్లు సరైన ధ్రువీకరణలను సమర్పించారు

అనర్హుల తొలగింపులో ఆ రెండు పార్టీలు మాత్రమే సహకరించాయి

## మసకబారుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థలు



- ఎన్నికల ప్రక్రియ ప్రమాదంలో పడబోతోందనే సంకేతాలు
- ఈ విధ్వంసాన్ని అరికట్టాలంటే ఓటరు జాబితాలను సక్రమంగా రూపొందించాలి
- ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

సూర్య హైదరాబాద్

ఈ దేశంలో ఎన్నికల ప్రక్రియ ప్రమాదంలో పడబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి చెప్పారు. సోమవారం హైదరాబాద్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్‌తోపాటు సీపీఐ, సీపీఎం నేతలకు ఆయనతో పరిచయ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. - మిగతా2లో



## ఆ ఇద్దరి వల్లే కేసీఆర్‌కు మరక

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు
- కాళేశ్వరం అంశంలో హరీశ్, సంతోష్‌రావుల పాత్ర
- మెఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది.. వారి వెనుక సీఎం రేవంత్ ఉన్నారు..
- వారిని కాపాడుతూ కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నారు
- నాన్నపై సీబీఐ ఎంక్వైరీ పడిన తర్వాత పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత?




# శిథిలాల దిబ్బగా అఫ్గానిస్థాన్

- 6.0 తీవ్రతతో భూకంపం.. 800 మందికి పైగా దుర్మరణం
- 2,500 మందికి పైగా క్షతగాత్రులు
- గ్రామాలకు గ్రామాలే ధ్వంసం
- కూలిన ఇళ్ల కింద ఇంకా చాలా మంది
- మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం
- ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- అన్ని రకాలుగా ఆ దేశాన్ని ఆదుకుంటామని హామీ

సూర్య హైదరాబాద్

యుద్ధాలు, అంతర్యుద్ధాలు, క్షామాలతో తరచూ అతలాకుతలమయ్యే అఫ్గానిస్థాన్‌లో మరో ఘోర విషాదం. ఆదివారం రాత్రి రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రతతో నమోదైన భూకంపం ఆ దేశానికి కాళరాత్రిని మిగిల్చింది. ఏకంగా 800 మందికి పైగా ప్రాణాలను బలిగొంది. 2,500 మందికి పైగా పౌరులను క్షతగాత్రులను చేసింది. భూకంప తాకిడికి గ్రామాలకు గ్రామాలే ధ్వంసమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న ఆప్తులను రక్షించుకొనేందుకు చేతులతోనే చాలా మంది మట్టిని తవ్వితీస్తున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. తాలిబన్ ప్రభుత్వం - మిగతా2లో

## ప్రభుత్వ టీచర్లకు టెట్ గండం



- రెండేళ్లలో అర్హత సాధించకుంటే ఇంటికే :సుప్రీం తీర్పు..
- రాష్ట్రంలో 30వేల మంది ఉపాధ్యాయులపై ప్రభావం

# ఆ ఇద్దరి వల్లే కేసీఆర్‌కు మరక

హైదరాబాద్

పార్టీ అధినేత పక్కన ఉంటూ ఆయన పేరు చెప్పుకుని అనేక రకాలుగా లబ్ధి పొందిన వారు చేసిన చెత్త పనుల వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాళేశ్వరం అంశంలో కేసీఆర్‌కు అవినీతి మరక అంటడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌రావుతో పాటు కాంట్రాక్టర్ మెఘా కృష్ణారెడ్డి పాత్ర ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో మేజర్ పాత్ర ఉన్నందునే ఐదేళ్ల పాటు నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావును రెండోసారి ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ దూరంగా పెట్టారన్నారు. అమెరికా పర్యటన నుంచి సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న ఎమ్మెల్సీ కవిత.. సాయంత్రం తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

**ఇలాగైతే పార్టీ ఎలా ముందుకు పోతుంది?**

'కేసీఆర్‌కు అవినీతి మరక అంటడానికి, ఆయనపై ఆరోపణలు రావడానికి కారకులెవరో బీఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ ప్రజలు ఆలోచించుకోవాలి. కేసీఆర్ ప్రజల కోసం ఆలోచిస్తే.. వీళ్లు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై సొంత వనరులు, ఆస్తుల కోసం ఆలోచించారు. కేసీఆర్ కాలిగోటికి సరిపోని వ్యక్తి కేసీఆర్ వైపు వేలెత్తి చూపి సీబీఐ విచారణ జరుపుతా అనేందుకు కారకులు ఎవరు? హరీశ్‌రావు, సంతోష్‌రావు నా మీద వ్యక్తిగతంగా అనేక కుట్రలు చేసినా ఇన్నాళ్లూ పేరు పెట్టి విమర్శించలేదు. కానీ ఇలాంటి వారిని మోస్తూ పోతే పార్టీ ఎలా ముందుకు పోతుంది? బీఆర్ఎస్ నాయకులకు కోపం వచ్చినా చేదు నిజాన్ని జీర్ణించుకోక తప్పదు..'అని కవిత అన్నారు.

**నన్ను విమర్శిస్తే ఖబడ్దార్!**

'హరీశ్, సంతోష్ వెనుక సీఎం రేవంత్ ఉంటూ వాళ్లను అన్ని విషయాల్లో కాపాడుతూ కేసీఆర్‌ను బదనాం చేస్తున్నారు. బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెడుతున్న అవినీతి అనకొండలను ఏమీ అనడం లేదు. అంతర్గతంగా వారి నడుమ ఉన్న అవగాహన బయటకు రావాలి. నన్ను.. బీజేపీ, కాంగ్రెస్, రేవంత్, బండి సంజయ్ నడిపిస్తున్నారని రేపటి నుంచి సోషల్ మీడియాలో విమర్శిస్తే ఖబడ్దార్.

నేను ఎవరో చెప్తే ఆడే తోలు'మ్మను కాను. నాది కేసీఆర్ రక్తం. స్వతంత్రంగా నేను అనుకున్న విషయాలను చెప్తా. రాజకీయంగా నాకు జరిగే కష్టం, నష్టాన్ని భరించేందుకు సిద్ధం. మా నాన్నకు లేఖ రాసిన నాటి నుంచి నాకు నరకం చూపిస్తూ సోషల్ మీడియాలో ఇష్టం ఉన్నట్లు రాయిస్తున్నారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ అంటే కడుపు రగులుతోంది. అభివృద్ధి విషయంలో కేసీఆర్ నిజాం బాటలోనే నడుస్తారు. కాళేశ్వరం ప్రాజెక్టును 200 ఏళ్ల పాటు గుర్తు పెట్టుకుంటారు. అలాంటి ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తుంటే గుండె తరుక్కుపోతోంది. మా నాన్న పరువు పోతే నాకు బాధ. కానీ మీకు మాత్రం డబ్బులు కావాలి. ఇలాంటి వ్యక్తులను దూరం పెట్టాలి. బీఆర్ఎస్ నాయకులు తిట్టుకున్నా, స్థానిక ఎన్నికల్లో నష్టం జరుగుతుందని అనుకున్నా సరే. మా నాన్న మీద సీబీఐ ఎంక్వైరీ పడిన తర్వాత పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత?

**ఇష్టారీతిన మాట్లాడితే తోలు తీస్తాం**

ఎన్నికల్లో ఒకసారి ఓడిపోతారు.. మరోసారి గెలుస్తారు. ఇలాంటి దుర్మార్గుల వల్లే ఓడిపోయే పరిస్థితి వచ్చింది. డబ్బులు, టీవీలు, సోషల్ మీడియా ఉన్నాయని ఇష్టారీతిన మాట్లాడితే తోలు తీస్తాం. కేసీఆర్‌పై పీసీ ఘోష్ కమిషన్లు, సీబీఐ విచారణలు వేస్తే తెలంగాణ బంద్‌కు పార్టీ పిలుపునివ్వాలి కదా? కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే సీబీఐ విచారణకు ఆదేశించారు. నేను చెప్పిన పేర్లు ఉన్న వారితో రేవంత్‌కు అవగాహన లేకపోతే వారిపై విచారణ జరపాలి. కేసీఆర్ పేరు చెప్పుకోనిదే రేవంత్‌కు పూట గడవడం లేదు. వాస్తవానికి కేసీఆర్‌కు తెలంగాణ తప్ప.. తిండి, డబ్బు ధ్యాస ఉండదు. విచారణ నుంచి కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు.'అని కవిత పేర్కొన్నారు.

# కోర్టు మెట్లెక్కిన కార్పొరేషన్



ఖమ్మం : ఓభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ వివాదం కోర్టు మెట్లె క్కింది. గిరిజన చట్టాలను, రాజ్యాంగాన్ని అతిక్రమించి ఏకపక్షంగా పాల్వంచ మున్సిపా లిటీ, కొత్తగూడెం మున్సిపాలిటీ, సుజాతనగర్ మండలంలోని 7పంచాయతీలను విలీ నం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడెం ము న్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేశారుదీంతో సమస్యలు సందేహాలు తీర్చకుండా కార్పొరేషన్ ఏర్పాటు పై ఉత్కం ఠ నెలకొంది. ఒకవైపు గత 25 సంవత్సరాలుగా ఏజెన్సీ వివాదంతో పాల్వంచ మున్సి పాలిటీకి ఎన్నికలు నిలిచిపోయాయి. మరోవై పు పూర్తిస్థాయిలో అర్బన్ స్వభావం రానే సుజాతనగర్ మండలాన్ని కార్పొరేషన్ లో కలపడం, ఆ ప్రాంత ప్రజలపై పన్నుల భా రం మోపడమే తప్ప మరొకటి కాదని రాజకీయ విశ్లేషకులు వాదించారు.భౌగోళికంగా చూస్తే పాల్వంచ పట్టణాన్ని ఆనుకొని ఉన్న కేశం పెట్రోల్ బంకు నుంచి కొత్తగూడెంలోని మొర్రేడు బ్రిడ్జి వరకు లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలో ఇరువైపులా రిజర్వ్‌ఫారెస్ట్ ఉండ టం. ఆ ప్రాంతమంతా ఏజెన్సీ పరిధిలో ఉంది. ఆ తర్వాత కొత్తగూడెం మొర్రేడు బ్రిడ్జి అవతలి వైపు నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు కొత్తగూడెం మున్సిపాలిటీగా, పోస్ట్ ఆఫీస్ సెంట ర్ దాటిన తర్వాత చుంచుపల్లి మండ లం ప్రారంభమవుతుంది.ఆ తర్వాత సుజాతనగర్ మండలం లోని సుజాతనగర్ లక్ష్మీదేవి పల్లి మంగపేట తదితర ఏడు పం చాయతీలతో కార్పొరేషన్ ఏర్పాటు కావడం ఏజెన్సీ చట్టాలు అడ్డంకుగా ఉంటాయని నిపుణులు హెచ్చరించారు. వివా దం కోర్టుకు చేరితే పాల్వంచ ము న్సిపాలిటీకి ఎన్నికలు ఎలా దూరమయ్యాయి, కొత్తగూడెం మున్సిపాలిటీకి అదే పరిస్థితి ఉత్పన్నమవుతుందని అభిప్రా యం వ్యక్తం చేశారు.అనుకున్న ప్రకారమే గిరిజన సంఘాల ద్వారా వ్యవహారం కోర్టు కు చేరుతుందని భావించిన తరుణంలో తా జాగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ గా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయటం చట్ట విరుద్ధమని, తక్షణమే నిలిపివేయాలంటూ పాల్వంచకు చెందిన ప్ర ముఖ న్యాయవాది సామాజిక కార్యకర్త జె శివరాం ప్రసాద్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు.కొత్తగూడెం కార్పొరేషన్ లో ప్రధానంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల చేర్చడంతో స్థానిక గ్రామస్తులు రాజ్యాంగ, జీవనోపాధి హక్కులను కోల్పోతారని పేర్కొన్నారు. విలీనం రా జ్యాంగ ఉల్లంఘన, చట్ట విరుద్ధం ఏకపక్షం అన్నారు. 74వ రాజ్యాంగ సవరణ వర్తించని షెడ్యూల్ ప్రాంతాలు కూడా వినేయంలో ఉన్నాయని వివరించారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ పంచాయతీ చట్టం 1996 తో పాటు గిరిజనుల హక్కులను పరిరక్షించే అనేక సుప్రీంకోర్టు తీర్పులను ఉల్లంఘిస్తుందని వాదించారు.విలీనం ముందు గ్రామ సభలతో ముందస్తు సంప్రదింపులు నిర్వహించలేదని ప్రజల అభ్యంతరాలను కోరలే దని సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించారని కోర్టుకు నివేదించారు. రిజిస్ట్రీ లేవ నెత్తిన అభ్యంతరాలను తోసిపుచ్చుతూ పి ల్కు నెంబర్ కేటాయించాలని ఆదేశించారు. దీంతో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వివాదం కోర్టు పరిధిలో చేరింది. ఫలితంగా పాల్వంచతో పాటు కొత్తగూడ మున్సిపాలిటీకి, సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలకు ఎన్నికలు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది.ఈ అంశాన్ని విజ య క్రాంతి ఆనాడే వెలుగులోకి తెచ్చింది.

# 2050 నాటికి మరింత గ్రేటర్‌గా హైదరాబాద్

హైదరాబాద్



హైదరాబాద్ భవిష్యత్ వృద్ధిని దృష్టిలో పెట్టుకొని.. దాదాపు 30 వేల ఎకరాల భూమి అవసరమని హెచ్ఎండీఏ కమిషనర్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ ఇటీవల వెల్లడించారు. ఆయన ఢిల్లీలో జరిగిన నరెడ్కో సదస్సులో మాట్లాడుతూ.. నగరాన్ని దీర్ఘకాలికంగా విస్తరించేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళు తున్నామని వివరించారు. మాస్టర్ ప్లాన్ 2050 రూపకల్పన ప్రస్తుతం జరుగుతోందని.. ఇందులో నగర అభివృద్ధి, పారిశ్రామిక జోన్లు, నివాస అవసరాలు, రవాణా సదుపాయాలు అన్నీ సమగ్రంగా చేర్చుతున్నట్లు ఆయన తెలిపారు. తొలి దశలోనే వెయ్యి ఎకరాల భూసేకరణ అవసరమని.. ఇప్పటికే సంబంధిత నోటిఫికేషన్లు జారీ చేశామని చెప్పారు.హైదరాబాద్ రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు రీజినల్ రింగ్ రోడ్డు అత్యంత కీలకం కానుంది. ఇది 350 కిలోమీటర్ల పరిధిలో నిర్మించబడి, ఎన్‌హెచ్‌లను అనుసంధానించి, బయటి జిల్లాలకు వేగవంతమైన రాకపోకలు కల్పిస్తుంది. ఈ రోడ్డు పూర్తయితే రాజధాని నగరంపై ఉన్న ట్రాఫిక్ ఒత్తిడి తగ్గడమే కాకుండా, పరిశ్రమల స్థాపన, గోదాములు, లాజిస్టిక్స్ హబ్‌ల అభివృద్ధికి పెద్ద ఊతమిస్తుంది. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌తో ఈ ప్రాజెక్ట్ సమన్వయం చేయబడుతుందని అధికారులు చెబుతున్నారు.హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్‌గా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. అయితే ఈ వృద్ధి మరింత విస్తరించేందుకు 'ఫోర్త్ సిటీ'(ఫ్యూచర్ సిటీ) అనే కాన్సెప్ట్‌పై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటి వరకు హైదరాబాద్ పరిధిలో హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఫార్మా సిటీ ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి. ఇకపై ఫోర్త్ సిటీ రూపకల్పన ద్వారా ఐటీ, బయోటెక్, ఎడ్యుకేషన్, స్టార్ట్–అప్ లాబ్‌లు, గ్రీన్ ఎనర్జీ హబ్‌లను ఒకేచోట కలిపే ప్రణాళిక ఉందని సమాచారం. ఇది పూర్తయితే.. లక్షలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించబడటమే కాకుండా.. హైదరాబాద్‌ను సస్టైనబుల్ స్మార్ట్ సిటీ మోడల్గా నిలబెట్టనుంది.హైదరాబాద్ విస్తరణలో రోడ్లతో పాటు పర్యావరణ పరిరక్షణ, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, మెట్రో కనెక్టివిటీ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని, ఆధునిక పార్కులు, ఆవాస సముదాయాలు, పారిశ్రామిక హబ్‌లు, విద్యా సంస్థలు సమన్వయంతో ఏర్పాటు చేయనున్నారు.

## తక్షణ సాయం రూ.10 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

వాటి పునరుద్ధరణ చేపట్టాలి. గతంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, డిస్ట్రిబ్యూటరీల వారీగా నీటి వినియోగదారుల సంఘాలుండేవి. వాటికి సంబంధించిన నిబంధనలు పరిశీలించాలి. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్లు నూతన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలి. దానిపై మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాం" అని సీఎం పేర్కొన్నారు.

ప్రాథమిక అంచనా ప్రకారం 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖాధికారులు తెలపగా... వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు.

నీట మునిగిన సబ్‌స్టేషన్ల స్థానంలో నూతన కేంద్రాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిత్తల్‌ను ఆదేశించారు.

చెంగిచెర్ల, జియాగూడ, అంబర్‌పేటలలోని జంతు వధశాలల్లో హలాల్, జట్కా సక్రమంగా జరిగేలా చూడాలని, మాంసం విక్రేతలు నిబంధనలు పాటించేలా అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలని స్పష్టంచేశారు.

పురపాలక, పంచాయతీరాజ్, జీహెచ్ఎంసీ పరిధిలోని వీధి దీపాల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్షించి పరిష్కారాలతో రావాలని సీఎస్ రామకృష్ణారావుకు సూచించారు.

కొత్త వైద్య, నర్సింగ్ కళాశాలలు, ఆస్పత్రుల భవనాల పనుల్లో వేగం పెంచాలని, వాటి ప్రారంభానికి తేదీలు నిర్ణయించాలని ఆ శాఖ కార్యదర్శి క్రిస్టినాకు ఆదేశాలిచ్చారు.

ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందికి మెరుగైన శిక్షణ

ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ఇటీవలి వరదల సమయంలో 42 ఆపరేషన్లలో 217 మందిని రక్షించడంపై సీఎం సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సిబ్బందికి మరింత మెరుగైన శిక్షణ, నైపుణ్యాలు అందేలా చూడాలని రాష్ట్ర అగ్నిమాపక, విపత్తు స్పందన, పౌర సహాయక విభాగం డీజీ నాగిరెడ్డికి సూచించారు. సమీక్షలో మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మసకబారుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థలు

-మొదటిపేజీ తరువాయి

"రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలు మసకబారుతున్న సందర్భం ఇది. రాజ్యాంగాన్ని లక్షరెట్లు మంచిగా రచించుకున్నా.. అది మంచివారి చేతిలో ఉన్నంత వరకే దానికి రక్షణ అని.. అది ఎవరి చేతిలో పడకూడదో వారి చేతిలో పడితే.. విధ్వంసం జరుగుతుందని అంబేడ్కర్ చెప్పారు. ఈ విధ్వంసాన్ని అరికట్టాలంటే ఓటరు జాబితాలను సక్రమంగా రూపొందించాలి. ప్రతి పౌరుడూ దీనిపై గొంతెత్తి మాట్లాడాలి. మాకు మెజారిటీ ఉంది కదా అని ఏమైనా చట్టాలు చేస్తామంటే ఎలా..? ఓటరు జాబితాలు ఇష్టం వచ్చినట్లు తయారుచేసుకుంటామంటే ఎలా..?

మనది ఆధిపత్యం ఉన్నవారి దేశం కాదు. బహుభాషా, బహుళ సంస్కృతి, మతాల సమాజం. రాజ్యాంగం ప్రతి ఒక్కరి అధికారాన్ని నియంత్రిస్తుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి మెజారిటీ ఉందని, ప్రతిపక్ష సభ్యులంతా రేపటి నుంచి తలకిందులుగా నడవాలనే చట్టం చేయవచ్చా? ఒకవేళ ఆయన ఆ చట్టం చేస్తే మెజారిటీ ఉంది కాబట్టి శాసనసభ ఆమోదం పొందవచ్చు. కానీ, రాజ్యాంగం ప్రకారం ఆ చట్టం చెల్లుబాటు అవుతుందా? వారు(భాజపా) రాజ్యాంగాన్ని మార్చేస్తారని కొందరు అంటున్నారు. మార్చేయాల్సిన పనిలేదు. మార్చకుండానే విధ్వంస రచన కొనసాగించవచ్చు. ఇప్పుడొక కొత్త 'సర్'(ఎస్.ఐ.ఆర్.) వచ్చింది. ఎన్నికల సంఘం(ఈసీ) అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థ. నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు ఉన్న అధికారాలు సరిపోకపోతే మార్పులు, చేర్పులు చేసుకోవచ్చనే ఉద్దేశంతో జస్టిస్ కృష్ణ అయ్యర్ ఒకసారి ఈసీకి 'రిజర్వాయర్ ఆఫ్ పవర్' ఉందనే మాట చెప్పారు. అయితే, ఆ పవర్.. 'మా ఇష్టం వచ్చినట్లు మేం చేసుకుంటాం..' అనడానికి కాదు. ఓటరు జాబితాలు ఇష్టం వచ్చినట్లు తయారుచేసుకుంటాం అంటే ఎలా కుదురుతుంది? ఇది చాలా తీవ్రమైన అంశం. కేవలం బిహార్‌లో జరుగుతున్న పోరాటం కాదు. ఓటరు జాబితాల తయారీ అంశాలను ఎవరూ పట్టించుకోకపోతే ఎలా అనే అంశం నన్ను ఈ ఎన్నికలో పోటీకి ప్రేరేపించింది. నేను ఇచ్చిన తీర్పు చదవండి. అందులో ఎక్కడైనా వారి(నక్సలైట్ల)ని సమర్థించినట్లు ఉంటే నన్ను విమర్శించిన వారికి శిరస్సు వంచి నమస్కరిస్తా. సుప్రీంకోర్టు తీర్పు గురించి ఎవరైనా మాట్లాడే ముందు దాన్ని చదివి మాట్లాడాలి" అని అమిత్ షా తనపై చేసిన విమర్శలను పరోక్షంగా ప్రస్తావిస్తూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సమాధానం చెప్పారు. తాను ఏ రాజకీయ పక్షానికీ చెందినవాడిని కానని.. తనకు ఓటు వేయాలని దేశంలో ఉన్న ఎంపీలందరికీ వ్యక్తిగతంగా లేఖ రాసి ఇక్కడ విడుదల చేస్తున్నానని తెలిపారు.

రాజ్యాంగ సంరక్షకుడి బాధ్యత చేపట్టేందుకే పోటీ

'మీట్ ది ప్రెస్'లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్ – బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: 'రాజ్యాంగ సంరక్షకుడి బాధ్యత చేపట్టేందుకే ఉప రాష్ట్రపతి పదవికి పోటీచేస్తున్నా. ప్రస్తుతం నాకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదు.. భవిష్యత్తులో ఏ పార్టీలోనూ చేరను' అని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే తెలుగు రాష్ట్రాల ఎంపీల ఓట్లు వేయించాలంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్, తెలంగాణ ప్రతిపక్ష నేత కేసీఆర్‌లను అభ్యర్థించనున్నామని తెలిపారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీచేస్తున్న ఇద్దరు అభ్యర్థులతో జాతీయ స్థాయి చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఐ.శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి, టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్ అలీ పాల్గొన్నారు.

## ప్రభుత్వ టీచర్లకు టెట్ గండం

హైదరాబాద్

ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియామకం కావాలంటేనే కాదు.. ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ సర్వీసులో కొనసాగాలన్నా.. పదోన్నతులు పొందాలన్నా.. ఇక ఉపాధ్యాయ అర్హతా పరీక్ష (టెట్) తప్పనిసరి. దీనికి సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది.

ప్రభుత్వోపాధ్యాయులుగా కనీసం ఐదేళ్ల సర్వీసు ఉన్నవారంతా టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణత కావాల్సిందే అని స్పష్టం చేసింది. ఇందుకోసం రెండేళ్ల గడువు విధించింది. అర్హత సాధించని వారు తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొంది. పదవీ విరమణకు ఐదేళ్ల లోపున్న ఉపాధ్యాయులకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. అయితే, వారు కూడా పదోన్నతులు పొందాలంటే టెట్ అర్హత సాధించాల్సిందే. ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించాలనుకునే వారికి టెట్ పరీక్ష తప్పనిసరి చేస్తూ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ 2010లోనే నిబంధన విధించింది. ఉమ్మడి రాష్ట్రంలో 2012లో నిర్వహించిన డీఎస్సీ పరీక్షకు తొలిసారి టెట్ తప్పనిసరి చేశారు. ప్రస్తుత సుప్రీం తీర్పు ప్రభావం రాష్ట్రంలో 2012కు ముందు ఉద్యోగంలో చేరిన దాదాపు 30వేల మంది ఉపాధ్యాయులపై పడనుంది.

## కాళేశ్వరం అవినీతికి భారత రాష్ట్ర సమితిదే బాధ్యత

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి భారత రాష్ట్ర సమితిదే పూర్తి బాధ్యత అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సోమవారం 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. "కాళేశ్వరంపై మొదటి నుంచీ మేం సీబీఐ విచారణను కోరుతున్నాం. కాంగ్రెస్ మాత్రం భారత రాష్ట్ర సమితిను కాపాడుతూ చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేసింది. ఇప్పుడూ నిజానికి తలవంచి కేసును సీబీఐకి అప్పగించేందుకు అంగీకరించింది. విచారణ కోరుతూ వెంటనే సీబీఐకి లేఖ పంపాలి. గతంలోనూ అసెంబ్లీలో ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినా ఆచరణలోకి రాలేదు.

# సీపీఎస్ రద్దు చేయకపోతే ఉద్యమం తప్పదు

- ఏపీలో ప్రభుత్వ ఉద్యోగుల హక్కులకు భంగం
- ఉద్యోగులతో చాకిరీ, వేధింపులు
- రెవెన్యూ, పోలీస్ అధికారులను పార్టీ కార్యకర్తలుగా మారుస్తున్నారు
- బీసీవైకు ఒక్క అవకాశం ఇస్తే ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు
- బీసీవై అధినేత బోడే రామచంద్ర యాదవ్



విజయవాడ

ఏపీలో ప్రభుత్వాలు మారినా.. నాయకులు మారినా.. అధికారం మారుతున్నా ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని బీసీవై జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ విమర్శించారు. సోమవారం ఏపీసీపీఎస్ పెన్షన్ మార్చ్ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం రైలు అయితే.. ఉద్యోగస్తులు ఇంజన్ లాంటి వారని కానీ ఈ రోజు ప్రభుత్వాలు తీసుకుంటోన్న నిర్ణయాల వల్ల, ఉద్యోగస్తుల పట్ల అనుసరిస్తోన్న విధానాలు, వేధింపులతో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దినదినగండంగా మారిందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే ఆర్థిక, ఉద్యోగ భద్రతతో పాటు పదవీ విరమణ తర్వాత పెన్షన్ భద్రత ఉంటుందన్న నమ్మకం ఉద్యోగస్తుల్లో పోయిందని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రతిసారి ఉద్యోగులపై వేధింపులు ఎక్కువ అవుతున్నాయని.. ఉద్యోగుల హక్కులు అణిచివేతకు గురవుతున్నాయని రామచంద్ర యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు రాష్ట్రంలో ఉపాధ్యాయులను నాన్ టీచింగ్ పనులకు వాడుకుంటూ.. పోలీసు, రెవెన్యూ ఉద్యోగులను అధికారంలో ఉన్న పార్టీ కార్యకర్తల్లా ట్రీట్ చేసే పరిస్థితికి ప్రభుత్వాలు దిగజారిపోయాయన్నారు. ఆర్థిక సంస్కరణల పేరుతో ఉద్యోగస్తు జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో వేసిన భట్టాచార్య కమిషన్ ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ తర్వాత తీసుకోవాల్సిన చర్యల గురించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తే.. వీళ్లు సీపీఎస్ విధానంతో 20 లక్షల మంది ఉద్యోగుల జీవితాలతో చెలగాడం ఆడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులపై నాడు కేంద్ర ప్రభుత్వానికి నిర్ణయం తీసుకునే అవకాశం ఉండి కూడా.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అభీష్టానికి వ్యతిరేకంగా సీపీఎస్ అమల్లోకి తీసుకువచ్చారన్నారు. నాటి నుంచి నేటి వరకు కూడా దీనిపై ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో
అనేక పోరాటాలు చేస్తున్నా ఎలాంటి ప్రయోజనం లేదని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు చేస్తామని గతంలో జగన్మోహన్‌రెడ్డి, తర్వాత కూటమి నాయకులు అందరూ.. ఉద్యోగస్తుల ఓట్లతో గద్దె నెక్కాక ఉద్యోగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. సీపీఎస్ రద్దు విషయంలో ఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని.. 2003లో డీఎస్సీ ద్వారా ఎంపికైన 16 వేల మంది ఉద్యోగులను కూడా 2004 తర్వాత అమలులోకి వచ్చిన సిపిఎస్ విధానంలోకి తీసుకువచ్చి వారికి తీవ్ర అన్యాయం చేశారని రామచంద్ర యాదవ్ వాపోయారు. దీనిపై తెలంగాణ హైకోర్టు ఆదేశాలతో అక్కడ ఉద్యోగులకు న్యాయం జరిగినా.. ఏపీ ఉద్యోగస్తుల విషయంలో ఏ ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరిగిన డీఎస్సీ, గ్రూప్స్ నియామకాల్లో వచ్చే ఉద్యోగులకు సీపీఎస్ అమలు చేస్తారా ? లేదా గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీపీఎస్ అమలు చేస్తారో ఇప్పటికీ సరైన స్పష్టత లేదన్నారు. ఇప్పటికి అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లు తెరచి సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని.. ఈ విషయంలో ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పోరాటానికి బీసీవై పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ సీపీఎస్ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయనిపక్షంలో భవిష్యత్తులో బీసీవై పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని.. రాష్ట్ర ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తే ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతామని కూడా రామచంద్ర యాదవ్ ప్రకటించారు.

# కష్టకాలంలోనూ కలిసే ఉన్నాం

తియాన్‌జిన్

అత్యంత కష్టకాలంలోనూ భారత్–రష్యా కలిసే ఉన్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ ఇరు దేశాలూ భుజంభుజం కలిపి నడిచాయన్నారు. ప్రాంతీయంగానే కాకుండా ప్రపంచవ్యాప్త సుస్థిరతకు రెండు దేశాల మధ్య భాగస్వామ్య బంధం మూలస్తంభంగా నిలుస్తుందని చెప్పారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో పాల్గొనడానికి చైనాలోని తియాన్‌జిన్‌కు చేరుకున్న మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ సోమవారం ఆ కార్యక్రమం ముగిశాక విడిగా భేటీ అయ్యారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు, ఉక్రెయిన్ యుద్ధం, పుతిన్‌తో ఇటీవల ట్రంప్ భేటీ వంటి పరిణామాల నేపథ్యంలో వీరి చర్చలు ఆసక్తి రేకెత్తించాయి. భారత్–రష్యా అనేక దశాబ్దాలుగా ప్రత్యేక స్నేహబంధం కొనసాగిస్తున్నాయని, ఇవి ఇంకా అభివృద్ధి చెందడానికి తాజా భేటీ పునాది వేస్తుందని పుతిన్ పేర్కొన్నారు. ఇరుదేశాల బంధాలు రాజకీయాలకు పూర్తిగా అతీతమన్నారు.

**10 నిమిషాలు నిరీక్షించి.. తోడ్కొని వెళ్లి..**

మోదీ, పుతిన్ ఒకే కారులో హోటల్ వరకు ప్రయాణిస్తూ ముచ్చటించుకున్నారు. మోదీని కారులోకి తోడ్కొని వెళ్లేందుకు పుతిన్ పది నిమిషాలు నిరీక్షించారు. పావుగంటలోనే హోటల్‌కు చేరిన ఇద్దరు నేతలు కారు నుంచి కిందికి దిగకుండా చాలాసేపు లోపలే కూర్చొన్నారు. వారు ముప్పావుగంటసేపు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తెలిపారు. పుతిన్‌తో కారు ప్రయాణం ఫొటోను మోదీ 'ఎక్స్'లో పంచుకున్నారు. 'మా ఇద్దరి మధ్య చర్చలు ఎప్పుడూ వివేకంతో జరుగుతాయి. ఈసారీ అద్భుతంగా సాగింది' అని ఆయన పేర్కొన్నారు. కొన్ని కీలకాంశాలపై వీరు కారులో మాట్లాడుకుని ఉంటారని రష్యాలోని వర్గాలు భావిస్తున్నాయి. పేరుకు అది కారే అయినా ఇంట్లో సౌకర్యవంతమైన గదిలో ఉన్నట్లే ఉంటుందని తెలిపాయి. అమెరికా అధ్యక్షుడు వాడే 'బీస్ట్'లా పుతిన్ వాడే ఆరస్ లిమోసీన్ కారులో భద్రతపరంగా అనేక వ్యవస్థలు ఉంటాయి. తుపాకీ గుళ్లను, బాంబుదాడులను, క్షిపణులను తట్టుకోగలదు. రసాయన దాడి నుంచి రక్షించేందుకు ప్రత్యేక సౌకర్యాలున్నాయి. సదస్సు ప్రారంభ సమయంలో పుతిన్‌ను మోదీ ఆత్మీయంగా పలకరించారు. ఆలింగనం చేసుకున్నారు.

**ఉక్రెయిన్ యుద్ధాన్ని త్వరగా ముగించాలి**

ద్వైపాక్షిక చర్చల్లో ఉక్రెయిన్ యుద్ధం ప్రస్తావనకు వచ్చింది. యుద్ధాన్ని వీలైనంత త్వరగా ముగించాల్సిందిగా మానవత్వ పిలుపు ఇస్తున్నట్లు మోదీ తెలిపారు. డిసెంబరులో పుతిన్‌ను స్వాగతించేందుకు భారత్‌లోని 140 కోట్లమంది ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి, మోదీకి మధ్య రెండ్రోజుల క్రితం జరిగిన ఫోన్ సంభాషణ సారాంశాన్ని పుతిన్‌కు భారత ప్రతినిధి బృందం వివరించింది. అమెరికా సుంకాలపై అధికారిక ప్రకటనలో ప్రస్తావన లేకపోయినా దానిపై మోదీ, పుతిన్‌లు కారులోనే మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది.


**షెహబాజ్‌ను పట్టించుకోని భారత ప్రధాని మోదీ**

సదస్సులో ఒకే వేదికపై మోదీ, పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా ఈ సదస్సులో భారత్, పాక్ ప్రధానులు ఎదురుపడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మోదీ, పుతిన్ మాట్లాడుకుంటూ కలిసి వెళ్తుండగా పాక్ ప్రధాని షెహబాజ్ అక్కడే నిల్చున్నప్పటికీ.. మోదీ పట్టించుకోకుండా, పలకరించకుండా వెళ్లిపోయిన దృశ్యాలు బయటకొచ్చాయి. చాలా సందర్భాల్లో పాక్ ప్రధానికి దూరంగా మోదీ ఉన్నారు.

# హిమాచల్, ఉత్తరాఖండ్‌లో వర్ష బీభత్సం

న్యూఢిల్లీ

హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో సోమవారం భీకర వర్షాలు, కొండచరియలు విరిగి పడిన ఘటనల్లో ఏడుగురు చనిపోయారు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ మార్గంలో సోమవారం ఉదయం కొండచరియలు విరిగి వాహనంపై పడగా ఇద్దరు యాత్రికులు చనిపోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సోన్‌ప్రయాగ్%–%గౌరీకుండ్ మార్గంలోని ముంకాటియా వద్ద కొండప్రాంతం పక్క నుంచి వెళ్తున్న వాహనంపై ఒక్కసారిగా బండరాళ్లు పడ్డాయని అధికారులు తెలిపారు. బాధితులంతా ఉత్తరకాశీ జిల్లాకు చెందిన వారేనన్నారు. క్షతగాత్రుల్లో నలుగురి పరిస్థి తి విషమంగా ఉందన్నారు. భారీ వర్షాలు కొనసాగుతుండటంతో ఛార్ ధామ్ యాత్ర, సిక్కుల హేమ్‌కుండ్ సాహిబ్‌కు వెళ్లే దారిని ఈ నెల 5వ తేదీ వరకు మూసివేసినట్లు అధికారులు వివరించారు. వాతా వరణం మెరుగయ్యాక, రహదారులు పూర్తి సురక్షితమని భావించిన తర్వాతే తిరిగి రాకపోకలను అనుమతిస్తామన్నారు. సోమవారం ఉదయం 8 గంటల వేళకు చంపావత్ జిల్లా బన్‌బాసాలో 25.64 సెంటీమీటర్లు, ఖతిమాలో 18.1 సెంటీమీటర్లు, తనక్‌పూర్‌లో 17.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వివరించారు. రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశమున్న డెహ్రాడూన్, ఉత్తరకాశీ, తెహ్రీ, పౌడీ, నైనిటాల్ తదితర 9 జిల్లాలకు రెడ్ అలెర్ట్ ప్రకటించారు.



**హిమాచల్‌లో ఐదుగురు..**

హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లా జిల్లాలో 24 గంటల వ్యవధిలో వేర్వేరు చోట్ల కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో ఐదుగురు చనిపోయారు. వీరిలో ఒక మహిళ, ఏడేళ్ల ఆమె కుమార్తె ఉన్నారు. జుంగాలోని డబ్లా ప్రాంతంలో కొండచరియలు విరిగి ఇల్లు కూలడంతో తండ్రి, అతడి పదేళ్ల కుమార్తె మరణించారు. సిమ్లాలోని కోట్‌ఖైలో ఇల్లు కూలి వృద్ధ మహిళ మరణించారు. కొండచరియలు విరిగిపడటంతో సిమ్లా%–%కల్కా మార్గంలో నడిచే ఆరు రైళ్లను రద్దు చేశారు. దెబ్బతిన్న ఐదు జాతీయ రహదారులు సహా 793 రహదారులను మూసివేశారు. మంగళవారం వరకు ఆరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ విభాగం హెచ్చరించింది.

**కశ్మీర్‌లో అమిత్ షా పర్యటన**

జమ్మూకశ్మీర్‌లోని కత్రాలో భారీ వర్షం కురియడంతో మాతా వైష్ణోదేవి ఆలయాన్ని వరుసగా ఏడో రోజూ మూసి ఉంచారు. జమ్మూకశ్మీర్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లోని వారి పునరావాసానికి అన్ని విధాలుగా సాయమందిస్తామని హోం మంత్రి అమిత్ షా తెలిపారు. సోమవారం జమ్మూలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు.
అనంతరం లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా, సీనియర్ నేతలతో రాజ్‌భవన్‌లో జరిగిన సమావేశంలో పరిస్థితిని సమీక్షించారు.

## హైడ్రోజన్ బాంబు త్వరలో పేలుస్తా!

పాట్నా

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ సంచలన ప్రకటన చేశారు. దేశంలో జరుగుతున్న ఓట్ల చోరీపై ఇప్పటికే అణుబాంబు పేల్చానని, త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తానని పేర్కొన్నారు. ఓట్ల దొంగతనంపై మరిన్ని నిజాలు బయటపెట్టిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ముఖం చూపించలేని పరిస్థితి వస్తుందని, ఆయన తలెత్తుకోలేరని చెప్పారు. సోమవారం బిహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు.
ఓట్ల చోరీని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోమని విప్లవాత్మక రాష్ట్రమైన బిహార్ యావత్ దేశానికి స్పష్టమైన సందేశం ఇచ్చిందని వెల్లడించారు. మహాత్మాగాంధీని హత్య చేసిన దుష్ట శక్తులే నేడు రాజ్యాంగాన్ని హత్య చేయడానికి కుట్రలు సాగిస్తున్నాయని మండిపడ్డారు. రాజ్యాంగం జోలికి వస్తే సహించబోమని బీజేపీని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని, ఓటు హక్కును రక్షించడానికే యాత్ర చేపట్టానని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని, ఓటు చోర్, గద్దీ ఛోడ్ అంటూ వారు ముక్తకంఠంతో నినదించారని అన్నారు. రాహుల్ గాంధీ ఇంకా ఏం మాట్లాడారంటే...

**రేషన్ కార్డును, భూమిని లాక్కుంటారు**

"బీజేపీ నాయకులు మాకు నల్లజెండాలు చూపించారు. వారు ఒక విషయం తెలుసుకోవాలి. ఓట్లచోరీపై మహాదేవపురలో అణుబాంబు ప్రయోగించా. త్వరలో హైడ్రోజన్ బాంబు రాబోతోంది. అందుకోసం బీజేపీ నేతలు సిద్ధంగా ఉండాలి. ఓట్ల దొంగతనంపై బీజేపీ అసలు రంగు ఏమిటో ప్రజలకు తెలిసిపోతుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి దక్కాల్సిన విజయాన్ని బీజేపీ కూటమి దొంగిలించింది.
ఇది వంద శాతం నిజం. బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ఓట్ల చోరీకి పాల్పడ్డాయి. బిహార్ యువతకు చెప్పదల్చుకున్నది ఏమిటంటే.. ఓటు చోరీ అంటే హక్కుల చోరీ, రిజర్వేషన్ల చోరీ, ప్రజాస్వామ్యం చోరీ, ఉద్యోగాలు%–%ఉపాధి అవకాశాల చోరీ, విద్య చోరీ, భవిష్యత్తు చోరీ. కేవలం ఓటునే కాకుండా మీ రేషన్ కార్డును, భూమిని సైతం లాక్కొని అదానీకి, అంబానీకి కట్టబెట్టాలని చూస్తున్నారు" అని రాహుల్ గాంధీ బీజేపీపై నిప్పులు చెరిగారు.

**తప్పుడు విధానాలు నమ్ముకుంటున్న మోదీ: ఖర్గే**

బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తీరుపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో సోషలిజం గురించి మాట్లాడిన నితీశ్ ఇప్పుడు బీజేపీ%–%ఆర్ఎస్ఎస్‌ల ఒడిలో సేదతీరుతున్నారని ధ్వజమెత్తారు. పనికిరాని చెత్తను ఎక్కడ పారేస్తారో నితీశ్‌ను బీజేపీ%–%ఆర్ఎస్ఎస్‌లు అక్కడే పారేయడం తథ్యమని స్పష్టంచేశారు. ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సభలో ఖర్గే మాట్లాడారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ నెగ్గడానికి ప్రధాని మోదీ ఓట్ల చోరీకి ఆలోచనతోనే ఉంటారని ఆరోపించారు. ఎన్నికల్లో విజయం కోసం బోగస్ ఓట్లను, తప్పుడు ప్రచారాన్ని, తప్పు డు హామీలు, తప్పుడు పథకాలను నమ్ముకుంటారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## శిథిలాల దిబ్బగా అఫ్గానిస్థాన్

-మొదటిపేజీ తరువాయి

చేపడుతున్న సహాయక చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. వేల సంఖ్యలో ప్రజలు ఇంకా శిథిలాల కిందే చిక్కుకొని ఉంటారని అనుమానిస్తున్నారు. జలాలాబాద్ నగరానికి ఈశాన్యంలో 27 కిలోమీటర్ల దూరంలో కేవలం 8 కిలోమీటర్ల లోతులోనే భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఈ లోతు తక్కువగా ఉండటంతోనే తీవ్రత అధికంగా ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 11.37 గంటలకు సంభవించిన భూకంపం.. కునార్, నంగర్‌హార్ ప్రావిన్స్‌లను కుదిపేసింది. ఆ సమయంలో చాలా మంది నిద్రలో ఉండటంతో ఇళ్ల పైకప్పులు కూలి చాలా మంది సజీవ సమాధి అయిపోయారు. చాలా ప్రాంతాల నుంచి ఇంకా సమాచారం అందడం లేదని, పూర్తి వివరాలు లభ్యమైతే మృతులు, క్షతగాత్రుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రతినిధి తెలిపారు. 2023 అక్టోబరులోనూ 6.3 తీవ్రతతో అఫ్గాన్‌లో భూకంపం సంభవించింది. ఆ విపత్తులో దాదాపు 4 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. భూకంపం తాకిన తూర్పు అఫ్గానిస్థాన్.. పర్వత ప్రాంతం. దీంతో మారుమూల గ్రామాల్లో ఇంకా సహాయక చర్యలు ప్రారంభం కాలేదు. చాలా ప్రాంతాల్లో ప్రజలు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. శిథిలాల కింద అనేకమంది ఇంకా సజీవంగా ఉన్నారని అనుమానిస్తున్నారు. సాయం అందడంలో జరుగుతున్న జాప్యం కారణంగా వీరంతా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రంతా పలు మార్లు భూమి కంపిస్తూనే ఉందని తెలిపారు. భూకంప కేంద్రానికి దగ్గరలో ఉన్న జలాలాబాద్ పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలోని అతిపెద్ద వాణిజ్యనగరం. దాదాపు 3 లక్షల మందికి నివాస ప్రాంతం. పాకిస్థాన్‌లోనూ పలు ప్రాంతాల్లో భూమి కంపించింది.
అఫ్గానిస్థాన్ భూకంపంలో భారీ ప్రాణనష్టం సంభవించడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ విపత్తులో కుటుంబసభ్యులను, సన్నిహితులను కోల్పోయిన వారికి తగిన శక్తినివ్వాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భూకంపం ధాటికి నష్టపోయిన అఫ్గాన్‌కు అన్ని రకాల సాయం అందించి ఆదుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటికే మానవతా సాయాన్ని భూకంప ప్రభావిత ప్రాంతాలకు పంపించడం ప్రారంభించామని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి ఎస్.జైశంకర్ చెప్పారు.

## 99.5% ఓటర్లు సరైన ధ్రువీకరణలను సమర్పించారు

న్యూఢిల్లీ




బిహార్‌లోని 7.24 కోట్ల మంది ఓటర్లకుగాను ఇప్పటి వరకు 99.5 శాతం మంది వెరిఫికేషన్ కోసం ధ్రువీకరణ పత్రాలను అందజేసినట్లు ఎన్నికల కమిషన్ (ఈసీ) సోమవారం వెల్లడించింది.
ముసాయిదా ఓటరు జాబితాలో అనర్హుల పేర్ల తొలగింపులో ఆర్‌జేడీ, సీపీఐఎంఎల్‌లు మాత్రమే తమకు సాయం చేశాయని ఈసీ వివరించింది. రాష్ట్రంలో గుర్తింపు పొందిన సీపీఐ ఎంఎల్ 103 మంది పేర్లను తొలగించాలని కోరగా, ఆర్‌జేడీ, సీపీఐఎంఎల్‌లు కలిసి 25 పేర్లను కలపాలని దరఖాస్తులను అందించాయని పేర్కొంది. గుర్తింపు జాతీయ పార్టీ అయిన బీజేపీ మాత్రమే ఓటరు ముసాయిదాకు సంబంధించిన 16 అభ్యంతరాలను అందజేసిందని వివరించింది. బిహార్ ఎస్ఐఆర్‌పై మార్పులు, చేర్పులకు ఆఖరు రోజైన సోమవారం భారీగా దరఖాస్తులు అందాయని వెల్లడించింది. జాబితా నుంచి తొలగించాలని ఏకంగా 2.17 లక్షల దరఖాస్తులు అందగా, తమ పేర్లను చేర్చాలని 36 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని వివరించింది. ముసాయిదా జాబితాలో పొరపాటున చేర్చిన తమ పేర్లను తొలగించాలంటూ 2.17 లక్షల మంది వ్యక్తులు ఇప్పటి వరకు దరఖాస్తులను అందజేశారని ఈసీ అధికారులు తెలిపారు. బిహార్ ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ముసాయిదాపై అభ్యంతరాలు, మార్పులు చేర్పులకు సెప్టెంబర్ ఒకటో తేదీ తర్వాత కూడా అవకాశమిస్తున్నట్లు ఈసీ సోమవారం సుప్రీంకోర్టుకు తెలిపింది.

# ఆరు పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ భారీ నిరసన, బైక్ ర్యాలీ...

-రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....

-మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి





**చౌటుప్పల్.సెప్టెంబర్ 01. ప్రభాత సూర్య :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు పథకాల హామీలను గాలికి వదిలేసి కేవలం కాళేశ్వరం పేరిట తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఇబ్బంది పెట్టడానికి రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్నారని మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో చౌటుప్పల్ లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున నిరసన తెలుపుతూ బైక్ ర్యాలీని నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ధ్వజమెత్తారు .ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజల సమస్యలు పరిష్కరించడం మానేసి, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రతీకారానికి పరిమితమైపోయిందన్నారు.రైతులు ఎరువుల కోసం, యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తప్పుడు ఆరోపణలతో కేసీఆర్ ని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ పీసీ ఘోష్ ఇచ్చిన 600 పేజీల నివేదికను కేవలం 60 పేజీలుగా మార్చి కేసిఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. అంతేకాక పీసీ ఘోష్ నివేదికను తారుమారు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజాన్ని దాచిపెట్టాలని చూస్తోందన్నారు. తెలంగాణ ప్రజలతో కలిసి ఈ అన్యాయానికి వ్యతిరేకంగా తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు వినాయక మండపాలను దర్శించిన కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మరియు కే కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎల్ఐజీ భారతి నగర్ ఉత్సవ కమిటీ వినాయక మండపాన్ని దర్శించుకుని వినాయకుని విగ్రహం కొరకు 10,022 రూపాయలు విరాళంగా అందించారు. మరియు రామచంద్రపురం బొంబాయి కాలనీ వార్ యువసేన వినాయకుని దర్శించుకుని యువసేన సభ్యులకు 5,000 రూపాయల చెందాను అందజేశారు మరియు కీర్తి మహల్ రావణ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్న ప్రసాదం కొరకు 5,000 చెందాను అందజేశారు, ఎల్ఐజి కాలనీ వాయుసేన యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్న ప్రసాదం కొరకు 5,000 చెందాను అందజేశారు, ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి, సాయి వెంకట హర్షా చారి, అనిత ,శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి చారి గారు మాట్లాడుతూ వినాయక నవరాత్రులను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్న యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించి, ఆ వినాయకుని దయతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.

## పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి



ప్రభాత సూర్యా ప్రతినిధి, (మర్రిగూడ): కుటుంబాన్ని పోషించలేక మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది... పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంగా... నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంపాల తిరుపతి తండ్రి కృష్ణయ్య అను వ్యక్తి గత నెల 31వ తారీకు ఆదివారం రోజున కుటుంబాన్ని ఎలా పోషించాలో తెలియక మనోవేదనకు గురై తన కటింగ్ షాప్ నందు ఓ పురుగుల మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు ప్రధమ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.. మృతుడు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబాన్ని ఎలా పోషించాలో తెలియక మనోవేదనకు గురై పురుగుల మందు సేవించినట్లు మృతుని భార్య జంపాల విజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైందని తెలిపారు..

## రాపిడ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా విగ్నేశ్వరుని నిమజ్జనం

వేలంపాటలో రూ. 51 వేలకు లడ్డును దక్కించుకున్న హారతి




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (ప్రభాత సూర్య) :**శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ సి బ్లాక్ రోడ్ నెంబర్ 19 లో రాపిడ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. హెూరాహెూరీగా జరిగిన లడ్డు వేలం పాటలో రూ. 51 వేలకు హారతి దక్కించుకున్నాడు. అనంతరం డప్పు వాయిద్యాలతో హారతి ఇంటి వరకు కాలనీ ప్రజలందరూ గణపతి పప్పా మోరియా అంటూ వారి ఇంటి వరకు సాగనంపారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్య, రత్న, సుమలత రెడ్డి, పవిత్ర, అర్చన, హేమ, లక్ష్మి, రాణి, విద్య, స్వాతి, సౌజన్య, సింధు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం



**నల్గొండ సెప్టెంబర్ 1 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలో హైదరాబాదు రోడ్డులో గల సోమవారం నారాయణ స్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా , రాజకీయ నాయకులుగా మారి వారి, వారి విధులను నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ జీ ఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనంలోనే అన్ని రకాల లక్షణాలను అలవాటు చేసుకోవాలని తెలిపారు. వారిని అభినందించడం జరిగినది .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దివ్య రెడ్డి , ఏవో తరుణ్ రెడ్డి ,అకడమిక్ డీన్ విజయ్ రెడ్డి మరియు ఫరీద తదితరులు పాల్గొన్నారు

## వినాయకుడి సన్నిధిలో ఘనంగా కుంకుమార్చన,మంగళ గౌరీ పూజలు



**చౌటుప్పల్.సెప్టెంబర్01. ఒకటి ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ప్రతిష్టించిన వినాయకుడి సన్నిధిలో మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మంగళ గౌరీ పూజను కుమారి ముత్యాల నిత్య సిరి చేతుల మీదుగా ప్రారంభించారు. గౌరమ్మను ప్రతిష్టించి ప్రత్యేక పూజలను చేశారు. మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు . ఈ సందర్భంగా పలువురు మహిళా భక్తులు మాట్లాడుతూ.. పండుగలు ఆధ్యాత్మికతతో పాటుగా ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ప్రజలంతా కలిసికట్టుగా పండుగలను జరుపుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు ముత్యాల రామనరసమ్మ, అయ్యాడపు అజిత, ముటుకుల్లోజు నీరజ, వనం మమత, బొడ్డు నిర్మల, కొంపల్లి లక్ష్మి ,దాడి పద్మ, బొబ్బిళ్ళ సుజాత, ముత్యాల ప్రేమలత, మండలోజు అమృత, దండం నవనీత, దాసోజు దివ్య, సూరోజు శోభారాణి, కందగట్ల శశికళ, చింతల రసజ్ఞ, అనిత, గర్దాసు వాణి, ఝాన్సీ, అదేవిధంగా విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ పాలకవర్గం, వినాయక ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## వైడబ్ల్యూఏ అసోసియేషన్ ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని సందర్శించిన మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (ప్రభాత సూర్య) :** వినాయక నవరాత్రుల్లో భాగంగా బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ పరిధిలోని వైడబ్ల్యూఏ (యూత్ వెల్ఫేర్ అసోసియేషన్) అధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సోమవారం ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైడబ్ల్యూఏ (యూత్ వెల్ఫేర్ అసోసియేషన్)సభ్యులు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, శ్రీనివాస్ గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు ఓపిఎస్ ముద్దు




**నల్గొండ సెప్టెంబర్ 1 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం తెలంగాణ ఉపాధ్యాయ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు సిపిఎస్ పెన్షన్ విధానం రద్దు చేయాలని ఓపిఎస్ పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగ జీవితాలతో ఆటాడుకుంటున్నాయని నాగిళ్ల మురళి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ప్రధానంగా ఆరోపించారు రానున్న రోజులలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి టి ఎఫ్ నాయకులు వెంకటేశం, వెంకులు యుటిఎఫ్ నాయకులు, కృష్ణ ప్రసాద్, బాలకృష్ణ, విద్యుత్ సంఘాల నాయకులు వివిధ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షా, ఉపాధ్యక్షులుగా ఏర్పుల

లింగస్వామి, ఎండి కాశీం లు నియామకం



**ప్రభాత సూర్యా ప్రతినిధి, (మర్రిగూడ):** భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గా ఎరుపుల లింగస్వామి, ఎండి కాశీం, ఎన్నికయ్యారు. నల్గొండ జిల్లా మర్రిగూడ మండలంలోని సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో భవన నిర్మాణ నూతన అధ్యక్షులుగా ఏర్పుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల యాదయ్య, ఉపాధ్యక్షులుగా ఎండి కాశీం లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల ముత్యాలు, సలివోజ్ రామలింగ చారి, తదితరులు పాల్గొన్నారు...

## శాలివాహన యూత్ ఆధ్వర్యం లో గణేష్ నిమజ్జనం

విగ్నేశ్వరుని లడ్డు పాట 27,000 వేల రూపాయల.

51 రూపాయలకే లక్కి డిప్ తాకిన జితేందర్



**పెబ్బేరు సెప్టెంబర్ 1 ప్రభాత సూర్య** పెబ్బేరు మండలంలోని సూగూరు గ్రామంలో ఒకటవ వార్డులో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన కార్యక్రమం సోమవారం శాలివాహన గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గణేష్ నిమజ్జనం నేపథ్యంలో చిన్నలు,పెద్దలు,మహిళలు నృత్యాలు చేశారు.ట్రాక్టర్ పై వినాయకుడిని ఊరేగించి బాణాసంచ కాల్చి, డప్పుల వాయిద్యాలతో గ్రామ పురవీధుల్లో వినాయకుడిని ఊరేగించారు.ఈ సందర్భంగా లడ్డు వేలం 27 వేల రూపాయలకు పరంధాములు వేలం పాటలో దక్కిచుకున్నారు. మహేష్. విగ్నేశ్వరుని. ఆపిల్ పండ్లు 5016 రూపాయలకు దక్కిచుకున్నారు. విఘ్నేశ్వరుని పలక 3016. రూపాయలకు దక్కిచుకున్నారు. దశరథ. పంచ 3600 రూపాయలకు దక్కిచుకున్నారు . 51 రూపాయలకే లక్కి డిప్ విఘ్నేశ్వరుని లడ్డు జితేందర్ దక్కిచుకున్నారు ఈ సందర్భంగా చిన్నారులు వేసిన వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి.కృష్ణానదిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకుఅందరూ సభ్యులు పాల్గొన్నారు

## విగ్నేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలి

-మాత్స్య పారిశ్రామిక సహకార సంఘాల

జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు



**చౌటుప్పల్. సెప్టెంబర్ 01. ప్రభాత సూర్య :** విగ్నేశ్వర స్వామి కృపకు ప్రతి ఒక్కరూ పాత్రులు కావాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం శ్రీనగర్ కాలనీలో గల విగ్నేశ్వర స్వామి కి సంజయ్ బాబు-స్వప్న దంపతులిద్దరూ విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆరో రోజు సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాశం సంజయ్ బాబు మాట్లాడుతూ..... విగ్నేశ్వర స్వామి దయవల్ల పాడిపంటలు, వ్యాపార అభివృద్ధితో సకలజనులు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరిలో సేవా భావం, భక్తి భావం పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలమోని ఆగయ్య-జయమ్మ, శ్రీకాంత్-మమత, శ్రీనాథ్-కావ్య దంపతులతో పాటు, విగ్రహ దాత పోర్లాజు రెడ్డి, లింగస్వామి, వీరస్వామి, రమేష్ చారి తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.



## జీమెయిల్ వినియోగదారులకు గూగుల్ వార్నింగ్

ప్రపంచ వ్యాప్తంగా సుమారు 250 కోట్ల జీమెయిల్ వినియోగదారులకు గూగుల్ వార్నింగ్ ఇచ్చింది. అంతర్జాతీయ సైబర్ నేరగాళ్ల నుండి హ్యాకింగ్ దాడులు భారీగా పెరిగిపోయాయని, ఖాతాలపై తక్షణమే ప్రతిఒక్కరూ దృష్టి పెట్టాలని సూచించింది. యూజర్లు తమ పాస్‌వర్డ్‌లను మార్చుకోవడంతో పాటు టూ స్టెప్ వెరిఫికేషన్ అనే అదనపు ఫీచర్ ఖచ్చితంగా ఆన్ చూసుకోవాలని సూచించింది. చిన్నపాటి జాగ్రత్తల ద్వారా సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఖాతాలను సురక్షితంగా ఉంచుకోవాలని పేర్కొంది. ముఖ్యంగా సైబర్ దాడుల వెనుక షైనీహంటర్స్ అనే అంతర్జాతీయ హ్యాకర్ల ముఠా ఉందని గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ ముఠా అనేక సంస్థలపై దాడులు చేసి సైబర్ మోసాలకు పాల్పడినట్టు పేర్కొంది. గతంలో ఐటీ అండ్ టీ, మైక్రోసాఫ్ట్, టికెట్ మాస్టర్ లాంటి దిగ్గజ సంస్థల నుండి కీలక సమాచారాన్ని దొంగలించడంతో షైనీ హంటర్స్ ఉన్నట్టు ఆరోపణలు

# గ్రామ దేవతల వద్ద కుమ్మర్లను పూజారులుగా నియమించాలి

-మండల కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్



**చౌటుప్పల్.సెప్టెంబర్1. ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాలలో గ్రామదేవతల వద్ద కుమ్మరి కులస్తులను పూజారులుగా నియమించాలని చౌటుప్పల్ మండల కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న తంగడపల్లి గ్రామంలో నూతన గ్రామ కమిటీని మండల కో కన్వీనర్ తాడూరి వెంకటేష్, తీగుళ్ల నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా సిలువేరు వెంకటేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నూతన అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ... కుమ్మరి సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా సిలువేరు శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా సిలువేరు ముత్యాలు, చంద్రకాంత్, గౌరవ అధ్యక్షులుగా సిలువేరు కృష్ణ, సలహాదారులుగా సిలువేరు నరసింహ, ఊషయ్య, శంకరయ్య, కోశాధికారిగా సిలువేరు ముత్యాలు, కార్యవర్గ సభ్యులుగా సిలువేరు నరసింహ, గాలయ్య, నగేష్, సత్తయ్య, వినయ్ కుమార్, ముత్యాలు, సిలువేరు వీరయ్య, సత్తయ్య, సత్యనారాయణ, నీలిగొండ యాదయ్య, లింగస్వామి, బొడ్డుపల్లి రాజు, మల్లేష్ లను నియమించారు . నూతన కమిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా సిలివేరు శ్రీనివాస్ మాట్లాడుతూ.... కుమ్మరి వృత్తి పనిపాటు దారులకు ఉచితంగా మట్టిని అందించాలని కోరారు. 57 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పింఛన్లు అందించాలని అన్నారు. కుమ్మర్లు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుమ్మరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేస్తే

జీర్ణించుకోలేకపోతున్న విపక్ష పార్టీల నేతలు

కాంగ్రెస్ నేత జక్కలి ఐలయ్య యాదవ్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 01( ప్రభాత సూర్య):** బడుగు బలహీన వర్గాలకు స్థానిక సంస్థలో 42 శాతం రాజకీయ రిజర్వేషన్ లు కలిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్య ఉద్యోగులతో పాటు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాన్ని రాష్ట్రంలోని ప్రధాన విపక్ష పార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ కోసం చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దేశంలో మొట్టమొదటి సారిగా కులగనన చేయడంతో పాటు అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి చట్టం చేయడం బీసీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికే నిదర్శనం , స్థానిక ఎన్నికలలో 42 శాతం బీసీ లకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు అడ్డంకి గా ఉన్న కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన 50శాతం సీలింగ్ చట్టాన్ని సవరణ చేస్తూ ఆర్డినెన్స్ ఇవ్వడం హర్షనీయమన్నారు. దానికి గవర్నర్ ఆమోదం తెలపకపోవడంతో మళ్లీ అసెంబ్లీలో సవరణ బిల్లు పెట్టడం తో బీసీ రిజర్వేషన్ల పట్ల ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తుందని చెప్పారు. స్థానిక సంస్థల్లో 33 శాతం ఉన్న రిజర్వేషన్లను బిఆర్ఎస్ ప్రభుత్వం 20 శాతం చేసి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని బిఆర్ఎస్ అడ్డుకోవాలని కుట్ర చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు బీసీల ఆదరణ మరింత పెరుగుతుందనే అక్కసు తోనే బీజేపీ రాష్ట్రపతి వద్ద బీసీ బిల్లు పెండింగ్ పెట్టించిందని పేర్కొన్నారు.



ఎన్ని అడ్డంకులు సృష్టించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం సాధించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కారంటోతు శ్రీరామ్ నాయక్,లాలూ, రవీందర్,గోపి తదితరులు ఉన్నారు

# ప్రగతి నగర్ వన్ లో వెలసిన గణపతికి ఘనంగా పూజలు

2000 మందికి అన్నదానం నిర్వహించిన ప్రగతి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు

విఘ్నాలను దూరం చేసి విజయాలను దరి చేర్చేవాడు వినాయకుడు

జగద్గిరిగుట్ట సీఐ నరసింహ, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (ప్రభాత సూర్య) :** మొదటి పూజ అందుకునే విఘ్నేశ్వరుడు విఘ్నాలను దూరం చేసి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడని జగద్గిరిగుట్ట సీఐ నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ గణనాథుడు సింహాసనం పై కూర్చున్న మహాగణపతి కి సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. మండప నిర్వాహకులు ఆహ్వానం మేరకు జగద్గిరిగుట్ట సిఐ నరసింహా, సబ్ ఇన్స్పెక్టర్ శివాని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడని అన్నారు. అందుకే ఆయనను విగ్నేశ్వరుడు అంటారు. ఎంతోమంది దేవుళ్ళు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆది దేవుడిగా కొలుస్తారు. సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. భక్తులు, మహిళలు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసిమెలిసి మహాగణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు దిలీప్ కుమార్ గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు, శ్రీరాములు వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, పంతం వెంకటేశ్వర్లు, రవికుమార్ యాదవ్, వాణి, అనిత శ్రీనివాస్ ముదిరాజ్, రవికుమార్ యాదవ్, బాలరాజు, పవన్ కుమార్ యాదవ్, యూత్ కమిటీ సభ్యులు అఖిల్ వర్ధన్, కపిష్, సుజిత్, కిరణ్, సూర్య తేజ్, తరుణ్, సాయి సుజన్, సాత్విక్, జీవన్, ఆదిత్య, మహిళా భక్తులు వాణి, అనిత, స్వాతి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణనాథుడి కృపతో అన్నదాన మహోత్సవం

గాజుల రామారం డివిజన్ పోచమ్మబస్తిలో అన్నదాన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 01 (ప్రభాత సూర్య) :**గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గాజుల రామారం డివిజన్ పరిధిలోని పోచమ్మబస్తిలో సోమవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తుల విశేష స్పందనతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది పాల్గొని గణనాథుని దర్శించుకుని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజుల రామారం డివిజన్ సీనియర్ నాయకులు పీట్ల మల్లేష్, గోపాల్ గౌడ్, ప్రజాజ్వాల ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు సుగ్రీవుడు ముదిరాజ్ హాజరై భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సేవాభావం మరింత పెరగాలని, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఘనంగా నిర్వహించారని, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారని, అన్నదానం మానవసేవలో అత్యున్నతమైనదని భావించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సహకారం పెంపొందేలా, ఈ కార్యక్రమం నిలిచిందని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏకదంత యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం శేఖర్ రెడ్డి, దాసు, వెంకట్ రెడ్డి, సింహాద్రి, మల్లేష్, శేఖర్, భరత్, జీవన్, ఉల్లాస్ రెడ్డి,అనిల్, వంశీ, సాయి నవదీప్, కార్తీక్, ఉపేందర్, శివ, జర్నలిస్టులు పెంటయ్య, పీట్ల శివకుమార్, పాండు ముదిరాజ్, గణేష్, నరేష్, జెల్ల శివ, శివ ముదిరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన ఉద్యమకారుల వేదిక తెలంగాణ జన సమితి

-ముదిగొండ మండలంలో టీజేఎస్ పార్టీలో చేరికలు



**ఖమ్మం (సూర్య ప్రతినిధి)** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వన వారి కృష్ణాపురంలో పరికపల్లి ఎల్లయ్య గౌడ్ నాయకత్వంలో 10 కుటుంబాలు తెలంగాణ జన సమితిలో పార్టీలో చేరారు.ఈ చేరిక సందర్భంగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్రావు జిల్లా పార్టీ అడక్ కమిటీ ప్రధాన కార్యదర్శి బట్టు రాజేందర్ నాయక్ సమక్షంలో తెలంగాణ జన సమితి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ గోపగాని శంకర్రావు పార్టీ కండవాలు కప్పి వారిని పార్టీలు ఆహ్వానించారు.త్వరలో మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పార్టీ మండల కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో అపరిచితంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కోరుతూ పార్టీ తరపున వినతిపత్రాలు అధికారులకు అందజేస్తాం తెలంగాణ ఉద్యమకారులు పలు సమస్యలతో సతమతమవుతున్న ముఖ్యమంత్రి కి విన్నవించి వాటి సాధన కోసం మా పార్టీ వంతు నా కృషి చేస్తాం అని చెప్పారు.

## ఆర్థిక సాయం అందజేసిన

98 వ బూత్ బిజెపి నాయకులు




**సంస్థాన్ నారాయణపూర, సెప్టెంబర్ 01( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రానికి చెందిన బిజెపి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల నరేష్ సాగర్ తండ్రి రాసాల వెంకన్న సాగర్ నిన్న మరణించారు విషయం తెలుసుకున్న 98 వ బూత్ బిజెపి శ్రేణులు నిరుపేద కుటుంబమైన రాసాల వెంకన్న సాగర్ కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాసాల వెంకన్న కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో రాసాల యాదయ్య, బద్దం యాదయ్య,గొల్లూరి యాదగిరి, సంగిశెట్టి లక్ష్మి నారాయణ,సికిలమెట్ల వెంకటేశం,నేర్లకంటి నాగరాజు, ఉష్కాగుల గిరి,సుర్వి శ్రీశైలం గౌడ్, గవ్వల వెంకటేష్ యాదవ్,చింతల గణేష్, బద్దం అంజి,ఆవుల రాజు, బద్దం గిరి,వీరమళ్ళ అరుణ్,గొల్లూరి వేంకటేష్, గొల్లూరి సాయి సాగర్,బద్దం ప్రసాద్,గొల్లూరి చింటూ, యశ్వంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ

-బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్



**సంస్థాన్ నారాయణపూర సెప్టెంబర్ 01(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల ప్రజలకు సెప్టెంబర్ 07 ఆదివారం రోజు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపూర్ మండల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడును ఉచిత వైద్య శిబిరం వేదిక నారాయణపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమయం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుంది 50 సంవత్సరాల వయసు పైబడిన వారు ఇట్టి అవకాశం సద్వినియోగపర్చుకోగలరు...ముఖ్య గమనిక -కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారు.. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చరిత్రాత్మకం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు- చిలువేరు(పాల) అంజయ్య



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 01( ప్రభాత సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ అమోదం తెలపడం చరిత్రాత్మకమని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు (పాల) అంజయ్య పత్రిక ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీల్లో రిజర్వేషన్పై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దేశ రాష్ట్ర చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీకి సాధ్యమైందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా బీసీల్లో పండగ వాతావరణం సంతరించుకుందని ఆయన తెలిపారు.

## వార్త 29వ వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ



**గట్టుప్పల్, ప్రభాతసూర్య సెప్టెంబర్ 1:** గట్టుప్పల్ మండలం ఎస్సై ఎం.సంజీవరెడ్డి 29వ వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అవగాహన పెంచే విధంగా ప్రత్యేక సంచికలు వెలువడడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు, సాంస్కృతిక అంశాలు, సామాజిక విషయాలు విస్తృతంగా ప్రచురిస్తూ స్థానిక స్థాయిలో మంచి జర్నలిజం కొనసాగాలని సూచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో గట్టుప్పల్ ఏఎస్ఐ అంజయ్య కానిస్టేబుల్ సతీష్ గుర్రం నరసింహ కొప్పు సంజీవ స్థానిక పెద్దలు, జర్నలిస్టులు, యువకులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులుగా బెల్లం సాయి తేజ



**ఖమ్మం (సూర్య ప్రతినిధి)** ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులుగా కూసుమంచి మండలం గోపాలరావుపేట గ్రామం కి చెందిన బెల్లం సాయి తేజ నియమితులైనారు. గతంలో యూత్ కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షులుగా పని చేశారు. బెల్లం సాయి తేజ నియామకం పట్ల యూత్ కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ నాయకులు పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని గట్టుప్పల ఎంపీడీవో కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

**గట్టుప్పల్ ప్రభాత సూర్య 1** గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం ధర్నాని ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలలో 70 వార్డులలో సీసీ రోడ్లు మురికి కాలువలు నూతనంగా నిర్మాణం ఏర్పాటు చేయాలని అవార్డులలో విష జ్వరాలు రాకుండా దోమల మందులు స్ప్రే చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సీజనల్ విష జ్వరాలు వస్తున్న సందర్భంగా గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి పేదలకు వైద్యం అందించాలని కోరారు అదేవిధంగా గ్రామాలకు గ్రామాలకు లింకు రోడ్లు నిధులు మంజూరు చేసి రవాణా సౌకర్యం కల్పించాలని గతంలో నడిచిన పల్లె వెలుగు బస్సులు అన్ని గ్రామాలు నడిపించాలని కోరారు గ్రామాలలో పాత బావులు పూడ్చాలని రైతులందరికీ యూరియా సరఫరా చేయాలని మండల వ్యాప్తంగా 68 వార్డులలో నాణ్యమైన వీధిలైట్లు వేయాలని అర్హులైన ప్రజలందరికీ పింఛన్లు ప్రభుత్వం పెంచి ఇస్తాను పింఛన్ ఇవ్వాలని గట్టుప్పల మండల కేంద్రంలోని ప్రభుత్వం కొనుగోలు చేసిన 12 ఎకరాల భూమిని అర్హులైన పేద ప్రజలకు పెంచాలని అర్హులైన ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని గ్రామాలలో కృష్ణ వాటర్ రెగ్యులర్గా సరఫరా చేయాలని కరెంటు లూజ్ లైన్లు ఉన్న గ్రామంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం జిల్లా నాయకులు చాపల మారయ్య మండల కమిటీ సభ్యులుకర్నాటి సుధాకర్ అచ్చిని శ్రీనివాస్ కర్నాటి వెంకటేశం పరుసగొని యాదగిరి ఓల్లూరు శ్రీశైలం ఖమ్మం రాములు




పెదగాని నరసింహ రావుల నరసింహ ఖమ్మం రాములమ్మ నాయకులు ఎండి రబ్బాని విశ్వనాథ ముసుకు బుచ్చిరెడ్డి విశ్వనాథం కట్ట యాదగిరి కర్నాటి యాదయ్య పసుపుల చెన్నయ్య రాములు దుబ్బాక శంకరయ్య బొబ్బలి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు


# ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

-తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధ

**చౌటుప్పల్.సెప్టెంబర్ 1. ప్రభాత సూర్య :** చౌటుప్పల మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అధ్యక్షతన సోమవారం చౌటుప్పల తహసిల్దార్ కార్యాలయం ముందర మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా బూరుగు కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ... ఎన్నికల ముందు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఓడ దాటేదాక ఓడ మల్లయ్య, ఓడదాటగానే బోడి మల్లయ్య" అనే విధంగా కేంద్ర,రాష్ట్ర పాలన ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టక పోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో పాలకుల మొద్దు నిద్ర వల్ల సాగు, త్రాగునీరు, విద్య, వైద్యం, విషపూరితమైన కాలుష్యం, భూ సమస్యలు, రహదారులు, డ్రైనేజీ, సిసి రోడ్లు లాంటి సమస్యలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, మరుగుదొడ్ల నిర్మాణం, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అనేక సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందక ప్రజలు



ఇబ్బంది గురవుతున్నారని అన్నారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించలేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సేవలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు పడకల ఆసుపత్రిని నిర్మాణం పూర్తి చేసి వైద్య సేవలు అందించాలని అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని సర్వీస్ రోడ్లను త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. చౌటుప్పలకు గోదావరి కృష్ణా జలాలను అందించాలని డిమాండ్ చేశారు. భూభారతిలో రైతుల సమస్యలను పరిష్కరించి పట్టా పాస్




పుస్తకాలను ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ.. స్థానిక పరిశ్రమలలో అర్హులైన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం చౌటుప్పల తహసిల్దార్ కి సమస్యల వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అవ్వారు రామేశ్వరి, ఆదిమూలం నందీశ్వర్, చింతల సుదర్శన్, తడక మోహన్, బత్తుల దాసు, చీర్క సంజీవరెడ్డి, పొట్ట శ్రీను, భోజ యాదయ్య, బాలరాజు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, పర్ని ధర్మారెడ్డి, తూర్పునూరు మల్లేష్ , కందగట్ల ఆనంద్, ఆకుల ధర్మయ్య, పల్లె శివ, పుల్లయ్య, చేవ గోనివెంకటేష్, కొండే శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, చికూర్ ఈదయ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాసాల వెంకన్న మృతి బాధాకరం

ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర ,సెప్టెంబర్ 01( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రం చెందిన రాసాల వెంకన్న ఆకస్మికంగా ఆదివారం మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ ఆర్థిక సహాయం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల




బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,సింగల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ, సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ, రత్తిపల్లి యాదయ్య, బాకారం గణేష్, గొల్లూరి బిక్షపతి, గొల్లూరి పెద్ద బిక్షం, బల్లుగి శివ, మాజీ వార్డ్ మెంబర్ చెరుకుపల్లి భాస్కర్, మరోగొని శంకర్ గౌడ్, రేవనపల్లి



గోపాల్, బద్దుల యాదగిరి, శిఖల మెట్ల హేమేందర్, అంతటి స్వామి, గొల్లూరి సీతయ్య, గవ్వల నరసింహ, సిపిఐ నాయకులు గొల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆంజనేయులు కుమారుడి గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంలో పాల్గొని అమెరిక నుండి తిరిగి వచ్చిన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాగం నాగేందర్ యాదవ్ కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల క్షుణ్ణంగా పరిశీలిస్తూ సన్మార్గంలో నడుచుకొనుటకు మార్గ నిర్దేశం చేయాల్సినది తల్లి తండ్రి బాధ్యత అయితే, గురువులు ఉన్నతమైన విద్యా బోధన చేస్తూ రేపటి భావి భారత పౌరులనుగా తీర్చిదిద్దే విధంగా విద్యారంగంలో గాని క్రీడారంగంలో గాని అన్ని రంగాలలో గాని మార్గ నిర్దేశం చేసి ఉన్నత శిఖరాలలో నిలబెడతారని తెలిపారు.ఆంజనేయులు కుమారుడు భరత్ కుమార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్ నుండి విద్యను ప్రారంభించి విద్యా అభ్యాసన్ని ప్రారంభించి కేంద్రియ విద్యాలయంలో పదవ తరగతి పూర్తి చేసి అమెరికాలో ప్రతిష్టాత్మకమైన టెక్సాస్ టెక్ యూనివర్సిటీ నుండి గ్రాడ్యుయేషన్ పట్టా పొందడం చాలా గర్వంగా ఉందని కార్పొరేటర్ అన్నారు .ప్రతిష్టాత్మకం... టెక్సాస్ టెక్ యూనివర్సిటీ అమెరికా.......... పుత్రోత్సవంతో ఆనందపరవశం చెందామని ఆంజనేయులు ఆనందాన్ని



వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లికి చెందిన దాసరి ఆంజనేయులు పెద్ద కుమారుడు దాసరి భరత్ కుమార్ అమెరికాలోని టెక్సాస్ టెక్ యూనివర్సిటీ నుండి గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్నారు. యూనివర్సిటీలో సంతోషదాయకంగా ఉందని తెలిపారు. భరత్ కుమార్ తండ్రి మాట్లాడుతూ నీ చిట్టి చేతిని పట్టుకోవడం నుండి నువ్వు డిగ్రీ పట్టుకోవడం వరకు చూశాను. ఎంతో గొప్ప ప్రయాణం అది.



నువ్వు చాలా కష్టపడ్డావు. ఎంతో ఎదిగావు. మేమందరం గర్వపడేలా చేశావు అంటూ సంతోషంతో పేర్కొన్నారు. నీకు మేము అమ్మానాన్నగా అయినందున ఎంతో గర్వపడుతున్నామని భావోద్వేగంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా రాష్ట్ర యువజన నాయకులు, రాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్ డైరెక్టర్ రాగం అనిరుధ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లేడీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయకుని పూజలు..

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : చందానగర్ లో ని హుడా కాలనీలో గత 20 సంవత్సరాలుగా వినాయక మండపం లేడీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు గణేశుడికి ప్రతి ఏటా అత్యంత వైభవంగా విశేష పూజలు చేయుచున్నారు. ఈ సంవత్సరం కూడా గణేశుడిని స్థాపించి కుంకుమార్చన మరియు ఇతర పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా పూజించి ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు స్వామివారి అందు అన్న ప్రసాదాలు నిర్వహించి దాదాపు 1000 మందికి అన్న ప్రసాదం అందించడం జరిగింది అన్నప్రసాదానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ



కార్యక్రమంలో కుసుమ కుమారి, విజయ కుమారి, అలివేలు, కేరళ కుమారి సుజాత ఉమా యామిని తదితరులు పాల్గొన్నారు

## శివన్నగూడెంలో బాలుడు మృతితో విషాదం బాల్య మిత్రుల ఆర్థిక సహాయం



**మర్రిగూడ ప్రభాత సూర్య 1**నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామానికి చెందిన బెల్లం అబ్బయ్య స్వరూపల పెద్ద కుమారుడు బల్లెం ప్రణయ్ తల సేమియా వ్యాధితో బాధపడుతూ ఎంఎన్జియన్ హాస్పిటల్ లో ఆపరేషన్ విఫలం కావడంతో శనివారం రాత్రి 11:30 గంటలకుమృతి చెందాడు. ప్రణయ్ మరణ వార్త తెలుసుకున్న బల్లెం అబ్బయ్య బాల్యమిత్రులు, గ్రామ పెద్దలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. దీంతో అబ్బయ్య బాల్యమిత్రులు ముందుకు వచ్చి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. బల్లెం అబ్బయ్య స్వరూపల కుమార్తె బల్లెం ప్రవళిక పేరుమీద యూనియన్ బ్యాంకులో రూ.16,000 డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ "ఇంకా ఎవరైనా ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలి" అని కోరారు. ఆర్థిక సాయం అందజేసిన కార్యక్రమంలో బాల్యమిత్రులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి, ఇద్దరికీ గాయాలు





**చౌటుప్పల్.సెప్టెంబర్ 1. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపూర్ గ్రామం జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ ఈసీఐఎల్ పరిధి నేరేడ్ మెట్ కు చెందిన గోపి విశ్వేశ్వరరావు (45),గోపి నాగలక్ష్మి (35) దంపతులిద్దరూ కూతురు గోపి అమృత(13)ముగ్గురు కలిసి టీఎస్ 08 జిఎఫ్ 41 01 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ వైపు వెళుతుండగా ఆగస్టు 31, ఆదివారం రాత్రి సుమారుగా 9:30 గంటల సమయంలో చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోకి రాగానే విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్లే ఏపీ 16 టిసి 2497 నెంబర్ గల లారీ వెనుక నుంచి అతివేగంగా వచ్చి బైకును బలంగా ఢీకొట్టగా ఈ ప్రమాదంలో బైకుపై ప్రయాణిస్తున్న గోపి నాగలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె భర్త గోపి విశ్వేశ్వరరావుకు, కూతురు గోపి అమృతలకు తీవ్ర గాయాలైనట్లు సీఐ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న చౌటుప్పల్ పోలీసులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించినట్లు తెలిపారు. మృతి చెందిన గోపీ నాగలక్ష్మీ మృతదేహాన్ని పోస్టుమాస్టరం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథ కుమార్ తెలిపారు.

## గణేష్ శోభయాత్ర నిర్వహించే రూట్ మార్గాన్ని పరిశీలించిన

: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**మద్దూర్ సెప్టెంబర్1, ప్రభాతవార్త:** సోమవారం ఉదయం కోస్గి, మద్దూర్ మండల కేంద్రలలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక విగ్రహాల శోభాయాత్ర నిర్వహించే రూట్ మార్గాన్ని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అధికారులతో కలిసి పరిశీలించారు. మొదటగా కోస్గి లోని మున్నూరు వాడ, బార్పేట్ లోనీ వినాయక విగ్రహాలను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి కమిటీ సభ్యులతో మాట్లాడారు... గణేష్ మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలని వాలంటీర్లు తప్పకుండా ఉండాలని, ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని వారికి సూచించారు. అనంతరం గణేష్ రూట్ మార్గాన్ని పరిశీలించారు. శివాజీ చౌక్ నుండి, రామాలయం వీధి నుండి మున్సిపల్ ఆఫీస్, మున్నూరు గేరి, సయ్యద్ పహాడ్ దర్గా నుండి సజ్జ ఖాన్ పెట్ లోని దండం చెరువు వరకు రూట్ మార్గాన్ని పరిశీలించి అనంతరం దండం చెరువు దగ్గర బరికేట్స్ ఏర్పాటు చేయడం, విగ్రహాలు పెద్దగా ఉంటే క్రేన్ ఏర్పాటు చేయాలని, చెరువు దగ్గర లైటింగ్, రూట్ మార్గంలో రోడ్డు మరమ్మతులు మొదలైనవి రెవెన్యూ , పోలీసులు అధికారులు సంయుక్తంగా దగ్గరుండి చూడాలని అధికారులకు తెలిపారు. మద్దూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాన్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులతో మాట్లాడుతూ వినాయక నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, గణేష్ విగ్రహం పెద్దగా ఉన్నందున కరెంటు వైర్లు కేబుల్ వైర్లు లేకుండా తీయాలని, నిమజ్జనం సమయంలో పూర్తిస్థాయిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోస్గి, మద్దూర్ లో వినాయక నిమజ్జన శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని, గణేష్ మండపాల దగ్గర ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని, మంటపాల దగ్గర రాత్రి సమయంలో దొంగతనాలు జరగకుండా వాలంటీర్స్ కచ్చితంగా ఉండాలని సూచించారు. ప్రతి గణేష్ విగ్రహం దగ్గర పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఉత్సవాలను ప్రజలు సంతోషంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు సిఐ సైదులు, ఎస్సై లు బాలరాజు, విజయ్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పేరుతోనే దందాలు

**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు ఇప్పుడు అదే పరిస్థితి ఎదుర్కొంటున్నారంట. ఆ ఎమ్మెల్యే చుట్టూ చేరిన అనుచర గణం తీరుతో ఆయన అభాసుపాలవుతున్నారట. ఇంతకీ ఎవరు ఎమ్మెల్యే నాగరాజుకి ఆ పరిస్థితి ఎందుకొచ్చింది? ఆయన చుట్టూ జరుగుతున్న గూడుపుఠాణి ఏంటి..? వర్ధన్నపేటలో ఆరూరి రమేష్‌పై విజయం సాధించిన నాగరాజు. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తన తొలి ప్రయత్నంలోనే బలమైన బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరు రమేష్‌తో తలపడి గెలిచారు. దాంతో తర్వాత చాలామంది ద్వితీయ శ్రేణి బీఆర్ఎస్ నాయకులు నాగరాజు చెంతన చేరారు. ఎన్నికల ముందు నుంచి నాగరాజు గెలుపు కోసం పని చేసిన నేతలను కాదని తామే అన్నింటా ఆధిపత్యం చూపించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో రాజకీయంగా తొలి అడుగులు వేస్తున్న నాగరాజును వలస నేతలు తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. అంతేకాదు, ఎమ్మెల్యే తమ మాట జవదాటడని చెప్తూ.. ఇష్టారీతిన సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయట. పర్వతగిరి మండలానికి చెందిన ఓ నాయకుడు తన గ్రామంలోని సివిల్ పంచాయతీలలో తల దూర్చి ఇరువర్గాల నుండి లక్షల రూపాయలను సెక్యూరిటీ డిపాజిట్ల పేరుతో వసూలు చేస్తున్నారట. మరోవైపు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న ఎస్సైలు సైతం నిబంధనలను అతిక్రమించి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆరోపణలో వినిపిస్తున్నాయట. వర్ధన్నపేటలో ఓ ఎస్ఐపై కమిషనర్‌కు ఫిర్యాదు. ఎమ్మెల్యే నాగరాజు పోలీస్ కమిషనర్ గా రిటైర్ కావడం, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సంబంధాలు ఉండడంతో? తాము ఏం చేసినా చెల్లుతుందనే ధీమాతో కొంతమంది ఎస్ఐలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారట. వర్ధన్నపేటలో ఓ ఎస్ ఐ, తన పరిధిని అతిక్రమించి స్టేషన్‌కు వచ్చిన బాధితులను బెదిరించడం, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పోలీస్ కమిషనర్ కి వరుస ఫిర్యాదులు వెళ్లాయట. దీంతో కొద్ది రోజుల క్రితమే ఆ ఎస్సైపై వరంగల్ పోలీస్ కమిషనర్ బదిలీ వేటు వేశారు. పర్వతగిరి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న మరో ఎస్సై అక్రమ ఇసుక రవాణాకి వంత పాడుతూ.. నెలవారి వసూళ్లు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయట. ఎమ్మెల్యే నాగరాజు తమ డిపార్ట్‌మెంట్ నుండే వచ్చారు కాబట్టి?తాము ఏం చేసినా, అడిగేవారు లేరని ప్రచారం చేసుకుంటుండడంతో బాధితులు ఎవరు ఎమ్మెల్యేకు పోలీసుల తీరుపై ఫిర్యాదు చేసేందుకు సాహసించడం లేదనే టాక్ వినిస్తోంది. నాగరాజు గూటికి చేరిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అనుచరులు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కొండేటి శ్రీధర్ అనుచరులుగా పనిచేసిన హసన్పర్తి, పర్వతగిరి, మడికొండ మండలాలకు చెందిన కొత్తపల్లి నాయకులు ఇప్పుడు ఎమ్మెల్యే నాగరాజు అనుచరులుగా మారిపోయారు. కొండేటి శ్రీధర్ వెనకే ఉంటూ అక్రమాలకు పాల్పడి కోట్లల్లో వెనకేసుకున్న ఆ నేతలు ఐదేళ్లలో.. కొండేటి శ్రీధర్ రాజకీయ భవిష్యత్తుకు సమాధి కట్టారనే టాక్ నియోజకవర్గంలో ఉందట. ప్రస్తుతం ఆ నాయకులే ఇప్పుడు నాగరాజు చెంతన చేరారని కాంగ్రెస్ పార్టీ అభిమానులు గుసగుసలాడుకుంటున్నారు. పర్వతగిరి మండలానికి చెందిన ఓ నాయకుడు సెటిల్మెంట్ల దందాకు తెరలేపి, ఎమ్మెల్యేని కూడా పంచాయతీలు చేయమంటురని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. పంచాయతీ సెటిల్ కావాలంటే? తాను చెప్పినన్ని డబ్బులు ముట్ట చెప్పాలని బెదిరింపులకు దిగుతున్నారట. ఓ నాయకుడు గత ఆరు నెలల కాలంలోనే పంచాయతీ జమానత్ పేరుమీద బాధితుల వద్ద 80 లక్షలకు పైగా వసూలు చేశారట. మరో నాయకుడు, అమాయకుల ఇండ్ల స్థలాలను అసైన్డ్ భూములు అని బెదిరిస్తూ లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నాడట. ఈ విషయంపై కొంతమంది బాధితులు స్వయంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు సైతం చేశారు. అయితే ఇలాంటి వారు ఎమ్మెల్యే సపోర్టుతోనే ఇలా బరితెగించారని గ్రామాలలో చర్చ జరుగుతుంది. అక్రమాలు ఎమ్మెల్యేకి తెలియదంటున్న కాంగ్రెస్ శ్రేణులు. నియోజకవర్గ వ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నాయకులు చేస్తున్న సెటిల్మెంట్లు, ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి రావట్లేదని.. బాధితులు నేరుగా ఎమ్మెల్యే వద్దకు వస్తే, ఆ నాయకులను పార్టీలోంచి వెళ్లగొడతారని కొంతమంది కాంగ్రెస్ శ్రేణులు చెప్పుకుంటున్నారు. కానీ, తన పేరు బదనాం చేస్తున్న నాయకుల గురించి ఎమ్మెల్యే నాగరాజుకు చెప్పేందుకు మాత్రం నాయకులు ససేమిరా అంటున్నారట. క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలు ఎమ్మెల్యే దృష్టికి రాకపోవడంతోనే కొంతమంది జాదూగాళ్లు గ్రామాలలో రెచ్చిపోతున్నారని సీనియర్ కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. తొలిసారి ఎమ్మెల్యే కావడంతోనే ఎవరిని నమ్మాలో, ఎవరిని తన అనుచరులుగా చేర్చుకోవాలో తెలియక ఎమ్మెల్యే సతమతమవుతున్నారని రాజకీయ పండితులు భావిస్తున్నారు. ఇదే అదనుగా కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు, అధికారులు తమ ఇష్టా రీతిన ప్రవర్తిస్తూ.. ఎమ్మెల్యే నాగరాజు పేరును డీ–ఫేం చేస్తున్నారని అంటున్నారు. ఆ క్రమంలో ఇటీవల ఓ నాయకుని అక్రమ వసూళ్ల దందాపై బాధితులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో? అతనిని దూరం పెట్టినట్లుగా తెలుస్తోంది. జనహిత పాదయాత్ర కార్యక్రమానికి సైతం ఆ నాయకుని దూరంగా పెట్టారట. ఈ ఘటనతో నియోజకవర్గంలోని గ్రామాలలో జరుగుతున్న విషయాలు ఎమ్మెల్యే దృష్టికి వెళ్లట్లేదని అందుకే కొంతమంది నేతలు గ్రామాలపై పడి దోచుకుంటున్నారని తాజాగా చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా నియోజకవర్గ ప్రజలకు ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే తన చుట్టూ ఉన్న నాయకుల వ్యవహార శైలిపై నిఘా ఉంచాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు. లేకుంటే అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఎమ్మెల్యే పేరుని బదనాం చేసి, ఆయన పొలిటికల్ కెరీర్ ని డామేజ్ చేస్తారని రాజకీయ విశ్లేషకులు సలహాలిస్తున్నారు



# అంతా గోప్యమే...

**హైదరాబాద్ :** తెలంగాణ బిజెపీ లో షోకాజ్ నోటీసులు ఇష్యూ హాట్ టాపిక్ గా మారింది. షోకాస్ నోటీసులు పంచాయతీ బిజెపి రాష్ట్ర కార్యాలయానికి చేరింది. బిజెపి రాష్ట్ర అధ్యక్ష జిల్లా పర్యటనలో నేతల మధ్య విభేదాలు బయటపడ్డాయి. అధ్యక్షుడి ముందే బాహా బాహీకి దిగుతున్న జిల్లా నేతలను కంట్రోల్ చేసే పనిలో పడింది రాష్ట్ర నాయకత్వం. ఆ క్రమంలో నోటీసులు ఇచ్చి వివరం తీసుకునే తెలిసే ప్రక్రియకు తెరలేపారు. అలా బిజెపీలో గుట్టు చప్పుడు కాకుండా షోకాస్ నోటీసులు ఇచ్చేసి వివరణలు తీసుకోవటం పార్టీలో తీవ్ర చర్చనియాంశంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలో నేతల బాహాబాహీకి దిగుతున్న నేతలు. తెలంగాణ కాషాయ పార్టీలో వర్గపోరు రోజురోజుకు పెరిగిపోతోంది. ఆఖరికి కొత్త రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు సమక్షంలోనే జిల్లా పార్టీ నేతలు బాహాబాహీకి దిగుతున్నారు. ఈ పరిస్థితి చినికి చినికి గాలివానగా మారేలా పరిస్థితి దాపురించిందనే టాక్ నేతల మధ్య నడుస్తోందట. అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలోనే నేతల మధ్య వర్గ విభేదాలు బయటపడడంతో పార్టీలో చర్చనీయ అంశంగా మారిందట. వర్గపోరును కట్టడి చేసేందుకు సిద్ధమైన పార్టీ నాయకత్వం. రాష్ట్ర బిజెపీ చీఫ్ పర్యటనలో బయటపడ్డ వర్గపోరును కట్టడి చేసేందుకు పార్టీ నాయకత్వం నడుము బిగించిందట. వర్గపోరుకు కారణమవుతున్న నేతలకు మూడో కంటికి తెలియకుండా షోకాజ్ నోటీసులను పంపించిందట రాష్ట్ర బిజెపి నాయకత్వం. వారికి సంజాయిషి ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో జిల్లాల నుంచి పలువూరు నేతలు హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి క్యూ కట్టారు. నాయకత్వం రాతపూర్వకంగా వారి వివరణ తీసుకుందట. అయితే ఈ ప్రక్రియ మొత్తం గుట్టు చప్పుడు కాకుండా చేపడుతూ ఉండడం గమనార్హం. కాగా వివరణ ఇచ్చేందుకు పలువురు నాయకులు కార్యకర్తలు స్టేట్ ఆఫీస్ కు క్యూ కట్టడంతో ఈ విషయం బహిర్గతమైంది. పార్టీలో రచ్చకెక్కుతున్న కమిటీ నియామకాల అంశం. కమలం పార్టీలో కమిటీల అంశంపై రచ్చకెక్కుతూ ఉండడం హాట్ టాపిక్ గా మారింది. త్వరలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జిల్లాల పర్యటనలు చేపడుతున్నారు. శ్రేణుల్లో జోష్ నింపాలని భావించి ఆయన ఈ టూర్లు వేస్తున్నారు. ఎందుకంటే కొత్త కమిటీలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో వారికి ఈ టూర్లతో బూస్ట్ ఇచ్చినట్లు అవుతుందని భావించి ఆయన పర్యటనను కొనసాగిస్తూ ఉండగా పలు జిల్లాల్లో వర్గపోరు బహిర్గతమైంది. రామచంద్రరావు ఎదుటే బాహాబాహికి దిగుతున్నారు. సొంత పార్టీ అయి ఉండి ఒక వర్గం నాయకుడిపై మరో వర్గం



నాయకులు విమర్శలు చేస్తూ ఉండడంతో పార్టీ ప్రతిష్ట దిగజారిపోతుంది. అందుకే దీనికి చెక్ పెట్టడంపై రాష్ట్ర నాయకత్వం సమాలోచనలు చేసి నోటీసులు పంపి వారి వివరణ కోరినట్లు తెలుస్తుంది. పెద్దపల్లిలో బహాబాహీకి దిగిన ప్రదీప్ రావు, రామకృష్ణారెడ్డి వర్గీయులు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఇటీవల పెద్దపల్లి జిల్లా పర్యటనకు వెళ్ళారు. అక్కడ దుగ్యాల ప్రదీప్ రావు గుజ్జుల రామకృష్ణ రెడ్డి వర్గీయులు ఒకరిపై ఒకరు పరస్పరం విమర్శలు చేసుకుంటూ బాహాబాహికి దిగారు. అలాగే మహబూబ్ నగర్ పర్యటనలోను రామచంద్ర రావుకు ఇదే తరహా అనుభవం ఎదురైంది. ఎంపిడికే అరుణకు వ్యతిరేకంగా సొంత పార్టీ వారు నినాదాలు చేశారు. దానికి తోడు కరీంనగర్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపి ఈటల రాజేందర్ నడుమ వర్కపోరు. రంగారెడ్డి జిల్లా నేతలపై ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అసహనం నిజామాబాద్లో కమిటీల ఇష్యూ పై ఎంపి ధర్మపురి అరవింద్ అసహనం వ్యక్తం చేయడంతో సదరు వివాదాలకు చెక్ పెట్టే దిశగా రాష్ట్ర నాయకత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది నోటీసులు అందుకున్న పెద్దపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చి తమ వివరణను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆర్గనైజింగ్ సెక్రటరీలకు లిఖితపూర్వకంగా అందచేశారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన దాదాపు ఏడుగురికి ఈ నోటీసులు అందాయి. ఇదిలా ఉండగా పాలమూరు జిల్లా నాయకుడు పార్టీ రాష్ట్ర కోషాధికారి శాంతి కుమార్ సైతం ఇప్పటికే తన వివరణను రాష్ట్ర నాయకత్వానికి రాధపూర్వకంగా అందించినట్లు తెలిసింది. రాష్ట్ర కార్యాలయానికి పలు జిల్లాల పంచాయితీ చేయడంతో గుట్టు చప్పుడు కాకుండా నోటీసులు అందించిన అంశం బయటకు పొక్కింది. ఇంత సైలెంట్ గా షో కాజ్ నోటీసులు ఇచ్చి వారి వివరణ కోరడంతో పార్టీలో తీవ్ర చర్చనీయా అంశంగా మారింది. కాగా త్వరలో మరికొంతమందికి సైతం నోటీసులు అందించే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## హరీష్, సంతోష్ వల్లే కేసీఆర్‌పై మరకలు

**హైదరాబాద్ :** కేసీఆర్ కుమార్తె కవిత మరోసారి బీఆర్ఎస్ పార్టీలో అణుబాంబు వేశారు. కేసీఆర్ పై సీబీఐ విచారణకు ఆదేశించిన అంశంలో కడుపు రగిలి పోతోందని మీడియా ముందుకు వచ్చిన ఆమె, కేసీఆర్ పై మరకలు పడటానికి హరీష్ రావు, సంతోష్ రావే కారణం అని నేరుగా ఆరోపణలు చేశారు. వారిద్దదరూ తీవ్రమైన అవినీతికి పాల్పడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ కు డబ్బు యావ లేదని..కానీ హరీష్ , సంతోష్ లు మాత్రం భారీగా అవినీతికి పాల్పడ్డారన్నారు. అందుకే హరీష్ రావును గతంలో కేసీఆర్ నీటి పారుదల మంత్రిగా తొలగించారని కూడా కవిత గుర్తు చేసుకున్నారు.తన తండ్రి పై సీబీఐ కేసు నమోదు చేస్తే..కేసీఆర్ పరువుపోతే తనకు ఆవేదన ఉండదా అని కవిత కంటతడి పెట్టుకున్నారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. తాను ఇలా మాట్లాడుతూంటే తన వెనుక ఎవరో ఉన్నారని ఆరోపిస్తారని నిజానికి వారే రేవంత్ రెడ్డితో కలిసి తన తండ్రిపై కుట్ర చేస్తున్నారన్నట్లుగా మాట్లాడారు.కవిత అమెరికా నుంచి వచ్చిన తర్వాత తెలంగాణ జాగృతి సభ్యులతో సమావేశం అయ్యారు. హరీష్ రావు, సంతోష్ రావు వ్యక్తిగత స్వార్థం కోసమే అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఇద్దరు అధికారులు వందల కోట్లతో పట్టుబడ్డారని వారి వెనుక ఎవరున్నారో తేల్చాలన్నారు. అవినీతి ఆనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ పై సీబీఐ కేసులు పెట్టే అంత పరిస్థితి వచ్చాక..పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత, అని ప్రశ్నించారు. ఈ కేసులో కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కవిత వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలో పెను సంచలనానికి కారణం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## మంచిర్యాల ఎస్ బీఐ బ్యాంకులో భారీ కుంభకోణం..

**ఏకంగా రూ.13 కోట్లు కాజేసిన సిబ్బంది! 44 మంది అరెస్ట్.**

**అదిలాబాద్ :** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్రాంచ్ 2లో జరిగిన భారీ మోసం స్థానికంగా సంచలనం సృష్టించింది. బ్రాంక్ క్యాషియర్‌గా పనిచేస్తున్న నరిగె రవీందర్ అనే వ్యక్తి ఏకంగా రూ.13 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు, రూ.1.1 కోట్ల నగదు కాజేసి పరారయ్యాడు. ఆగస్టు 22న జరిగిన అంతర్గత ఆడిట్‌లో ఈ విషయం తేటతెల్లమైంది. ఇది జిల్లాలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద బ్యాంకు దోపిడీల్లో ఒకటిగా నిలిచింది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో చెన్నూరు పట్టణంలో ఒక్కసారిగా హై టెన్షన్ వాతావరణం నెలకొంది.ఎస్‌బీఐ బ్రాంచ్ 2లో 402 మంది ఖాతాదారులకు చెందిన 20.496 కిలోగ్రాముల బంగారు ఆభరణాలు మాయమైనట్టు ఇటీవల జరిగిన ఆడిట్‌లో తేలింది. ఈ బంగారం విలువ రూ.12.61 కోట్లు. అంతేకాకుండా రూ.1.10 కోట్ల నగదు కూడా ఆగమైంది. దీంతో మొత్తం మోసం రూ.13.71 కోట్లకు చేరింది. క్యాషియర్ రవీందర్ ఈ మోసాన్ని చివరి 10 నెలల్లో విడతలవారీగా చేపట్టినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఖాతాదారులు బంగారం లోన్‌ల కోసం ఇచ్చిన ఆభరణాలు, నగదు డిపాజిట్‌లను రవీందర్ బ్యాంకు రికార్డుల్లో సరిగ్గా చూపించినా.. గుట్టుచప్పుడుకాకుండా వాటిని తన జేబులోకి మళ్లించుకున్నాడు. ఆ ఆభరణాలను వేరే ప్రైవేటు బ్యాంకుల్లో మళ్లీ తాకట్టు పెట్టి, డబ్బులు దారి మళ్లించినట్టు పోలీసుల విచారణలో తేలింది. ఇలా రోజువారీగా కొంచెం, కొంచెం బంగారు తీసుకెళ్లడం వల్ల ఎవరికీ అనుమానం కలగలేదని పోలీసులు చెబుతున్నారు.రవీందర్ జైపూర్ మండల్‌లోని శెట్ పెల్లి గ్రామానికి చెందినవాడు. బ్రాంచ్‌లో క్యాషియర్‌గా పనిచేస్తూ, ఖాతాదారుల నమ్మకాన్ని దుర్వినియోగం చేశాడు. ఆడిట్ ప్రారంభమైన ఆగస్టు 22నే అతడు ఫోన్‌ను ఆఫ్ చేసి, పరారయ్యాడు. చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు చేసిన అనంతరం తదితర సెక్షన్‌ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తం తొమ్మిది మంది నిందితులపై కేసు దాఖలైంది. ఇందులో రవీందర్ ప్రధాన నిందితుడు. రామగుండం కమిషనర్ ఆంబర్ కిషోర్ ఝా, పోలీస్ బృందాలు సీసీటీవీ ఫుటేజ్‌లు, ట్రాన్సాక్షన్ లాగ్‌లు, ఫింగర్‌ప్రింట్ ట్రైల్స్‌ను సేకరించించారు. చెన్నూరు పట్టణంలోని చాలా మంది రైతులు, చిన్న వ్యాపారులు ఈ బ్రాంచ్‌లో బంగారం లోన్‌లు తీసుకున్నారు. రామగుండంలో తీవ్ర దుమారం రేపిన చెన్నూరు ఎస్ బీఐ బ్రాంచ్ అధికారుల కుంభకోణం కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేధించారు. కేసులో కీలక నిందితుడిగా ఉన్న బ్యాంక్ క్యాషియర్ రవీందర్ సహా 44 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులలో బ్యాంక్ మేనేజర్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ తో పాటు పలువురు ప్రైవేట్ గోల్డ్ లోన్ కంపెనీ ఉద్యోగులు ఉన్నారు. నిందితుల నుండి మొత్తం 15.237 గ్రాములు బంగారు ఆభరణాలు, ఒక లక్ష 61 వేల 730 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత వారిని మీడియా ముందు హాజరుపర్చారు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ.. ఆన్లైన్ బెట్టింగ్ కు అలవాటు పడిన ప్రధాన నిందితుడు రవీందర్, తాను పనిచేస్తున్నఎస్ బీఐ లోని 402 గోల్డ్ లోన్ ఖాతాలకు చెందిన 21 కిలోల బంగారు ఆభరణాలను దొంగిలించి వాటిని ప్రైవేటు గోల్డ్ లోన్ కంపెనీలలో తాకట్టు పెట్టినట్లు సీపీ తెలిపారు. ఈ ఆభరణాల తాకట్టకు పెట్టగా వచ్చిన సొమ్మును రవీందర్.. వారి బంధువులైన 60 మందికి పైగా అకౌంట్లకు బదిలీ చేసినట్టు తెలిపారు. తర్వాత అదే డబ్బును అతను బెట్టింగ్ కోసం వినియోగించినట్టు తెలిపారు.అంతేకాకుండా రవీందర్ మరికొన్ని ఫేక్‌లోన్ అకౌంట్లను కూడా క్రియేట్ చేసి.. సుమారు. 1.58 కోట్లు బ్యాంకు నుండి కాజేసినట్లు గుర్తించారు. నిందితుల నుండి పూర్తిస్థాయి రికవరీ కోసం ప్రయత్నం చేస్తున్నామని.. బాధితులందరికీ న్యాయం చేసేలా కృషి చేస్తామని సిపి భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసును ఛేధించేందుకు ప్రత్యేక బృందాలను నియమించి.. నిందితులను పట్టుకున్నట్టు పోలీసులు తెలిపారు.

## ఇక ఆరుకిలోల బియ్యం...



**నిజామాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం త్వరితగతిన కొత్త రేషన్ కార్డులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో రేషన్ పంపిణీ ప్రక్రియను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తిరిగి ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున నిత్యావసర వస్తువులు అందించనున్నారు. ఇదివరకే జూన్ నెలలో మూడు నెలల రేషన్ పంపిణీ పూర్తయినందున.. మళ్లీ సెప్టెంబరు నుంచి సరఫరా షురూ అవుతోంది.అయితే.. ఈ–కేవైసీ ప్రక్రియ పూర్తి చేయని లబ్ధిదారులకు రేషన్ సదుపాయం తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాలో ఈ అంశంపై జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటన రిలీజ్ చేశారు. అందులోని వివరాల ప్రకారం.. జిల్లాలో 5.37 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటికి అనుబంధంగా దాదాపు 18.65 లక్షల లబ్ధిదారులు ఉన్నారు. అయితే ఇప్పటి వరకు ఈ–కేవైసీ ప్రక్రియను 13.19 లక్షల మంది మాత్రమే పూర్తిచేశారు. మిగిలిన వారు సెప్టెంబర్ నెల లోపు తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలను (ఐదు సంవత్సరాల లోపు) ఈ ప్రక్రియ నుండి మినహాయించినట్లు తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులు ఎటువంటి ప్రయాణం అవసరం లేకుండా, తమ సమీప రేషన్ షాప్ నుండే బయోమెట్రిక్ ఆధారంగా ఈ–కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం కల్పించనట్లు స్పష్టం చేశారు.కేవైసీ చేయడం ద్వారా నకిలీ లబ్ధిదారులని గుర్తించి తొలగించడం, నిజమైన అర్హులకు న్యాయం చేయగలమని అధికారులు చెబుతున్నారు. అలాగే రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంపొందించవచ్చని చెప్పారు. డిజిటల్ ఫింగర్ ప్రింట్ ఆధారంగా స్టోర్ చేసే డేటా ద్వారా భవిష్యత్తులో రేషన్‌తో పాటు ఇతర పథకాల ప్రయోజనాలు సులభంగా అందించవచ్చని వివరించారు. ఈ–కేవైసీ పూర్తి చేయని కుటుంబాలకు రేషన్ సౌకర్యం నిలిపివేసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ త్వరలోనే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు.



# మంచు విష్ణు ఓటీటీకి టైం ఫిక్స్.. ఎప్పటి నుండి స్ట్రీమింగ్ అంటే..!

మంచు విష్ణు ప్రధాన పాత్రలో మైథలాజికల్ నేపథ్యంలో తెరకెక్కిన భారీ చిత్రం 'కన్నప్ప' థియేటర్లలో మంచి విజయాన్ని నమోదు చేసింది. పాన్-ఇండియా స్థాయిలో రూపొందిన ఈ సినిమాను ఐదు భాషల్లో విడుదల చేశారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో విడుదలైన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. బాలీవుడ్‌కి చెందిన ప్రముఖ దర్శకుడు అయిన ముఖేష్, 'మహాభారతం' సీరీస్‌తో మంచి గుర్తింపు పొందారు. ఇక ఈ చిత్రానికి మోహన్ బాబు నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. ఈ చిత్రంలో గెస్ట్ రోల్స్ లో మోహన్ బాబు, శివబాలాజీ, ప్రభాస్ (రుద్రుడిగా), అక్షయ్ కుమార్ (శివుడిగా), కాజల్ అగర్వాల్ (పార్వతిగా), మోహన్‌లాల్, శివరాజ్ కుమార్, శరత్ కుమార్, ప్రీతి ముకుందన్,మధుబాల,బ్రహ్మానందం, రఘుబాబు తదితరులు నటించారు. సినిమా అధిక భాగం న్యూజిలాండ్‌లో చిత్రీకరించబడింది. అనేక వాయిదాల తర్వాత చివరకు జూన్ 27న థియేటర్లలో విడుదలైంది. ఓటీటీ రిలీజ్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్న అభిమానులకి గుడ్ న్యూస్ చెప్పారు మేకర్స్. సెప్టెంబర్ 4 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ మూవీ స్ట్రీమింగ్ కానుంది. కన్నప్ప సినిమా థియేటర్లలో ఓ మోస్తరు విజయం సాధించింది. అయితే ఈ సినిమా ఓటీటీ విడుదలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. సాధారణంగా సినిమా విడుదలై 7-8 వారాల వ్యవధిలో ఓటీటీలోకి వచ్చేస్తుంది. అయితే కన్నప్ప విడుదలై దాదాపు 10 వారాలు గడుస్తున్నా ఓటీటీ రిలీజ్‌పై క్లారిటీ రాలేదు.ఎట్టకేలకి ఈ రోజు మేకర్స్ ప్రకటించారు. ఇక ఈ మూవీని థియేటర్స్‌లో మిస్ అయిన వారు ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయవచ్చు. ముఖ్యంగా ప్రభాస్ కోసం ఈ మూవీని ఎక్కువగా చూసే ఛాన్స్ ఉంది.





# నీతో అద్భుతమైన జ్ఞాపకాలు.. ఇక గుడ్ బై

విక్టరీ వెంకటేశ్ ఎమోషనల్ అయ్యాడు. తన పెంపుడు శునకం గూగుల్ చనిపోవడంతో బాధపడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. దానితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు. ఇక వీడ్కోలు అని రాసుకొచ్చాడు. 'మా ప్రియమైన గూగుల్. గత 12 ఏళ్లుగా మా జీవితాల్లో నువ్వు భాగమయ్యావు. ఎంతో ప్రేమని పంచావు. అందమైన జ్ఞాపకాలని ఇచ్చావు. నువ్వే మా సన్‌షైన్. ఇక నీకు వీడ్కోలు. నువ్వు లేని శూన్యత మాటల్లో వర్ణించలేనిది. నేను నిన్ను ఎప్పటికీ మిస్ అవుతూనే ఉంటాను డియర్ ఫ్రెండ్' అని వెంకటేశ్ తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టాడు. దీనికి నటి ఖుష్బూ కూడా కామెంట్ చేసింది. ఓం శాంతి అని రాసుకొచ్చింది. వెంకటేశ్ సినిమాల విషయానికొస్తే ఈ ఏడాది సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించాడు. రీసెంట్‌గానే త్రివిక్రమ్‌తో మూవీ చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఇది కూడా కుటుంబ కథా చిత్రం అని తెలుస్తోంది. త్వరలో షూటింగ్ మొదలుకానుంది. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమాని థియేటర్లలో రిలీజ్ చేయబోతున్నారు.

# ఆర్జీవీతో డ్యాన్స్ చేయించిన జగపతి బాబు



టాలీవుడ్ సీనియర్ హీరో జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న జీ తెలుగు రియాలిటీ టాక్ షో జయమ్ము నిశ్చయమ్మురా శ్రోతలను ఎంతగానో అలరిస్తోంది. ప్రతి వారం ప్రత్యేక అతిథులతో వినోదాన్ని పంచే ఈ షోకు తాజా ఎపిసోడ్ మరింత స్పెషల్‌గా మారింది. ఈ వారం గెస్టులుగా సెన్సేషనల్ డైరెక్టర్లు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ), సందీప్ రెడ్డి వంగా హాజరై షోకు హైలైట్‌గా మారనున్నారు. ఇద్దరూ సినిమాల పరంగా ఎంత విభిన్నమైన శైలిలో ఉన్నా ఒకే స్టేజ్‌పై కలిసినప్పుడు మాత్రం నవ్వులు, సరదా, కాస్త ఫైర్‌తో ప్రేక్షకులని అలరిస్తుంటారు. తాజాగా షోకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, ఇందులో ఇద్దరూ కలిసి చేసిన చిలిపితనం, జోక్స్, బోల్డ్ కామెంట్లు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా సందీప్ వంగా "ఆర్జీవీ నా ఫేవరెట్ డైరెక్టర్" అని కొన్నిసార్లు చెప్పిన నేపథ్యంలో, వీరిద్దరూ కలిసి మాట్లాడిన అంశాలు ఆసక్తికరంగా మారాయి. ఆర్జీవిని సైతాన్ అని జగపతి బాబు అనడం, డెవిల్-యానిమల్ పక్క పక్కనే ఉంటే ఎంత ముద్దుగో ఉందో అని చెప్పడం ప్రోమోకి హైలైట్‌గా మారాయి.మరోవైపు ప్రోమో మొదట్లో ఆర్జీవి డ్యాన్స్ వేయడం కూడా షోకి హైలైట్. మొత్తానికి ఈ ఎపిసోడ్ మాత్రం ప్రేక్షకులకి ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ మాస్ కాంబినేషన్ ఎపిసోడ్‌ను సెప్టెంబర్ 7, ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో ప్రసారం చేయనున్నారు. ప్రోమో చూసినవాళ్లు మాత్రం .. "ఫుల్ ఎపిసోడ్ ఎప్పుడొస్తుందా?" అంటూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.